بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 7 సంచిక : 43-44

వార్షిక చందా 600/-రూ॥

27 అక్టోబర్ 2022 క్రీ, శ. 30 రబీఉల్ అవ్వల్ 1444 హి,ఖ. 27 ఇఖా 1401 హి, శ.
03 నవంబర్ 2022 క్రీ, శ. 07 రబీఉస్సాని 1444 హి,ఖ. 03 నభువ్వత్ 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلۡ یٰۤاَیُّہَا النَّاسُ
اِنِّیۡ رَسُوۡلُ اللّٰہِ اِلَیۡکُمۡ جَمِیۡعَا
الَّذِیۡ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ
لَاۤ اِلٰہَ اِلَّا ہُوَ یُحۡیٖ وَیُمِیۡتُ (الاعراف:159)

**అనువాదం:** నీవు ఇట్లనుము " ఓ మానవులరా! నిశ్చయముగా నేను మీరందరి వైపు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. భూమ్యాకాశముల ప్రభుత్వము అతనిదే. అతనికి తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అతడు బ్రతికించును. చంపును కూడ.

**(ఆరాఫ్: 159).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

అల్లాహ్ తాలా నాకు తెల్పిన మరియు అహదీస్‌ల ఆకాంక్ష ప్రకారం .......... మసీహ్ రక్తపాతాన్ని సృష్టించు ఏ యుద్ధాన్ని చేయడు. ఖడ్గాన్ని చెత పట్టుకొని యుద్ధం చేయడం అతని కర్తవ్యం ఎంత మాత్రం కాదు. వారు సంస్కరణ కోసం అవతరిస్తారు............. వారు ఆధారాలతో, నిదర్శనాలతో చెడును నిర్మూలిస్తారని, అదే వారి కర్తవ్యమని మేము భావిస్తాము.

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

వారికి చేయబడిన ఈ నామకరణం దృష్ట్యా, మసీహ్ యొక్క ప్రాపంచిక పరమైన కర్తవ్యం ఏమిటి?. మసీహ్ ఇబ్నే మరియం యొక్క కర్తవ్యం చెడును నిర్మూలించడం, మహ్ది యొక్క కర్తవ్యం మంచిని పెంచడం. ఈ క్రమంలో మనం పరిశీలన దృష్టితో చూసినచో మసీహ్ యొక్క కర్తవ్యం యఖ్‌తులుల్ ఖిన్‌జీర మరియు యక్‌సురు స్సలీబ అని పేర్కొనడం జరిగింది. ఇదే చెడు నిర్మూలన. కాని ఈ చెడును నిర్మూలించుటకు వారు ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని వెంటబెట్టుకొని యుద్ధానికి బయలుదేరుతారు అనేది మాత్రం మా విశ్వాసం కాదు.

ఉలమాలు మాత్రం వారు యుద్ధం చేస్తారు అని చెబుతున్నారు. కాని ఇది నిజం కాదు, పూర్తి అబద్ధం. వారు అప్పుడే వచ్చి, వచ్చి రాగానే ఖడ్గాన్నిచేత పట్టుకొని యుద్ధం చేయడానికి మైదానంలోకి దిగినచో ఇదేం ఏం సంస్కరణ అనబడుతుంది. ఇలా జరుగదు. అల్లాహ్ తాలా నాకు తెల్పిన మరియు అహదీస్‌ల ఆకాంక్ష ప్రకారం నిజమైన మరియు ఖచ్చితమైన విషయమేమనగా, మసీహ్ రక్తపాతాన్ని సృష్టించు ఏ యుద్ధాన్ని చేయడు. ఖడ్గాన్ని చెత పట్టుకొని యుద్ధం చేయడం వారి కర్తవ్యం ఎంత మాత్రం కాదు. వారు సంస్కరణ కోసం అవతరిస్తారు. హాఁ మేము మాత్రం వారు ఆధారాలతో, నిదర్శనాలతో చెడును నిర్మూలిస్తారని, అదే వారి కర్తవ్యమని భావిస్తాము.

ఇకపోతే మహ్ది కర్తవ్యం మంచిని పెంచడం. అనగా విస్తరించియున్న దురాచారాలను, దుర్మార్గాలను, మోసాలను రూపుమాని, మార్గదర్శనాలకు అనుకూలంగా తీర్చిదిద్దడం. ఈసా అనే పదాన్ని అవస్ (అయిన్, వవ్, సీన్ ) నుండి సేకరించారు. ఈ పదం చెడును నిర్మూలించుటను సూచిస్తుంది. మహ్దియేక్క పునర్: అవతరణ ఎంతో గొప్పదని చెప్పడవే ఈ రెండు పునర్:అవతరణల యొక్క ఆంతర్యం. ఎందుకనగా వారి కర్తవ్యం మంచిని పెంచడం, మంచి పెరగడం వలన చెడు నిర్మూలించ బడుతుంది. కావున ఇది చాలా గొప్పపని అనబడుతుంది. ఒక వ్యక్తి ఒకరి దారికి అడ్డుఉన్న ముళ్ళును ఏరిపారవేయడం నిశ్చయముగా మంచి పనియే. కాని ఆ తరువాత అతడు ప్రయాణించుటకు వాహనాన్ని ఇచ్చి, ఇంటికి తీసుకవెళ్ళి భోజనం పెట్టినచో అది అంతకన్న గొప్ప కార్యమనబడుతుంది. అందుకే మహ్ది గొప్పవాడు. ఈ కారణం వలనే మహ్ది ఖలీఫతుల్లాహ్‌గా పిలువబడుతాడు. ఈసా ఇబ్నే మరియం ఖలీఫతుల్లాహ్ అయినా మహ్ది బైఅత్ చేయును లోని ఆంతర్యం కూడ ఇదే. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 407, ప్రచురణ ఖాదియాన్ 2018)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2227) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు. ముగ్గురు వ్యక్తులతో నేను ప్రళయం దినమున తగాద పడుతాను. ఒకరు నా పేరుతో ఒకరికి వాగ్దానం చేసి ఆ వాగ్దానాన్ని నెరవేర్చక పోయిన వ్యక్తి, మరొకరు ఒక స్వతంత్ర వస్తువును విక్రయించి వచ్చిన ధనమును తనపై ఖర్చు చేసుకున్నవ్యక్తి, ఇంకొకరు ఒక వ్యక్తిని కూలికి పిలిచి, అతనితో పని పూర్తిగా చేయించుకొని అతని కూలిని అతనికి ఇవ్వకుండా కాలయాపన చేసిన వ్యక్తి.

(2259) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక రోజు నేను ఓ రసూలుల్లాహ్! నాకు ఇద్దరు పొరుగువారు ఉన్నారు. ఆ ఇరువురిలో నేను ఎవరికి బహుమానంను పంపవలెను? అని అడిగాను. అందుకు హుజూర్ (స) " ఆ ఇరువురిలో ఎవరి గుమ్మం నీ ఇంటికి సమీపంలో ఉంటుందో వారికి పంపుము" అని తెలిపారు.

(2261) హజ్రత్ అబూమూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు. నేను (యమన్ నుండి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. నాతో పాటు అష్‌అర్ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడ ఉన్నారు. (వారు ఏదో యాచించడానికి వచ్చారు. కావున దానిని గూర్చి వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లంను అడిగారు) అప్పుడు నేను వీరు ఇద్దరు ఇలా అడుగుతారని నాకు తెలియుదని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. మేము ఇలాంటి వారిని అనగా ఆపనిని గూర్చి ఆకాంక్షించే వారిని పనిలో పెట్టుకోము. (కథకుడు ఇలా తెలిపాడు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంభాషిస్తూ ) లన్ నస్‌తఅమిల అని గాని లేదా లా నస్‌తఅమిలు అని ఉండ వచ్చును. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**

**ఒకవేళ విశ్వాసుల సంతానం కూడ విశ్వాసులైనచో నిజానికి ఆ సంతానపు స్థాయి తక్కువైనను మేము వారిని స్వర్గంలో వారి తల్లిదండ్రులతో కలుపుతాము.**

ثُمَّ اِنَّ رَبَّکَ لِلَّذِیۡنَ عَمِلُوا
السُّوۡٓءَ بِجَہَالَۃٍ ثُمَّ تَابُوۡا مِنۡۢ بَعۡدِ ذٰلِکَ
وَاَصۡلَحُوۡۤا ۙ اِنَّ رَبَّکَ مِنۡۢ بَعۡدِہَا لَغَفُوۡرٌ رَّحِیۡمٌ

(అనువాదం: నిశ్చయముగా నీ ప్రభువు తెలియక దుష్కార్యములోనరించిన తరువాత పశ్చత్తప్తులై తమను తాము సంస్కరించు కొనిన వారికి, దీని (మార్పు) తరువాత నీ ప్రభువు నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమకారుణ్యమూర్తి)అను అన్నహల్ అధ్యాయానికి చెందిన 120వ సూక్తిని విశ్లేషించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా పేర్కొన్నారు:

ఇంతకు ముందు సూక్తిలో అల్లాహ్ తాలా యూదులు అవిధేయతను చూపారు, అందుకే వారిపై కష్టాలు వచ్చిపడ్డాయి అని తెలిపాడు. ఈ విషయాన్నే వలాకిన్ కాను అన్‌ఫుసహుం యజ్‌లిమూన అనగా వారు దౌర్జన్యం చేసేవారు అందుకే వారికి కష్టాలు ప్రతిఫలముగా లభించాయి అని తెలిపాడు. ఈ సూక్తిలో మాత్రం ఇలా తెల్పుచున్నాడు. యూదులు తప్పులు చేశారు, కాని ఇప్పుడైన వారు పశ్చత్తప్తులు అయినచో దేవున్ని వారు క్షమాగుణ ప్రపూర్ణుడని, పరమకారుణ్యమూర్తిఅని తెలుసుకుంటారు. ఇందులో యూదులకు కంటూ ఏ ప్రత్యేకతను కల్పించలేదు. ఇదొక సాధారణమైన సృష్టి ధర్మం మాత్రమే.

పిల్లల బాధాలు, కష్టాలు తల్లి దండ్రులపై ప్రభావం చూపుతాయి. ఏ విధముగానైతే పిల్లలు అనారోగ్యానికి గురైనచో తల్లి దండ్రులకు బాధకల్గుతుందో, అదే విధముగా వారి పిల్లలు నరకానికి వెళ్ళినచో ఆ తల్లిదండ్రులకు కూడ బాధ కల్గుతుంది. ఈ క్రమంలోనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇలా తెల్పడం జరిగింది. అనగా ప్రళయదినమున బాహ్యముగా అనుచరులు అనబడే కొందరు వ్యక్తులు నరకానికి వెళ్ళుతూ కనిపిస్తారు. వారిని చూసి హుజూర్ (స) ఉసైహాబి, ఉసైహాబి అని అంటారు. (బుఖారి, కితాబుల్ తఫ్సీర్, బాబ్ వ కుంతు అలైహిం షహీద) కావున ఈ బాధ నుండి కాపాడడం కోసం అల్లాహ్ తాలా మహాత్ముల పిల్లలతో మంచిగా వ్యవహరిస్తాడు. ఆ మహాత్ములను బాధల నుండి కాపాడడం కోసం వారి పిల్లలను కాపాడుతుంటాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అల్ హఖ్‌నా బిహిం జుర్రియ్యతహుం అనగా ఒకవేళ విశ్వాసుల సంతానం కూడ విశ్వాసులైనచో నిజానికి ఆ సంతానపు స్థాయి తక్కువైనను మేము వారిని స్వర్గంలో వారి తల్లిదండ్రులతో కలుపుతాము. అందుకే ప్రవక్తలు మరియు సత్పుర్షుల సమాజాలు, జాతులను ఉద్దేశించి వారిపై ప్రత్యేకమైన అనుగ్రహాన్ని కురిపిస్తామని, తద్వారా ప్రవక్తలు మరియు సత్పుర్షులు బాధ పడకుండా ఉంటారని ఖుర్ఆన్ కరీంలో పదే పదే వాగ్దానం చేయడమైనది. అన్ని జాతుల వైపు ప్రవక్తలు అవతరించారని ఖుర్ఆన్ కరీం ద్వారా తెలుస్తుంది కావున ఈ ప్రపంచమంతయు ఈ అనుగ్రహంలో భాగంను పొందుతుంది. ఇందులో యూదుల ప్రత్యేకత ఏమియు లేదు. (9వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు హిజ్రి 13వ సంవత్సరం జమాదిఉల్ ఆఖిర్ మాసపు 22వ తేది మంగళవారం సాయంత్రం 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.**

**వారి రజి ఖిలాఫత్ కాలం రెండు సంవత్సరాల మూడు మాసాల పది రోజులు.......**

**హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి మరియు మెంబర్ మధ్యలో వారి రజి జనాజ నమాజ్‌ను చదువించారు. వారి రజి ని రాత్రివేళలో ఆ గదిలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కనే సమాధి చేశారు. వారి తలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజాలకు సమానంగా పెట్టడం జరిగింది.**

---

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖలీఫా రాషిద్ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి విశిష్టతలు, సుగుణాల ప్రస్తావన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 సెప్టెంబర్ 2022, (09 తబూక్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు జీవిత ఘట్టాలను గూర్చి ప్రస్తావించుతాను. హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయం ఆసన్నమైనప్పుడు వారు రజి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను పిలిపించారు. ఆపై ఉమర్‌ను గూర్చి మీ అభిప్రాయాన్ని నాకు తెల్పండి అని అడిగారు. అందుకు వారు అనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి" ఓ రసూలుల్లాహ్ (స) ఖలీఫా! అల్లాహ్ ప్రమాణం వారు అనగా హజ్రత్ ఉమర్ రజి మీ ఆలోచనల కన్న చాలా గొప్పవారు. కాని వారి స్వభావం మాత్రం కఠినముగా ఉంటుంది" అని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి " వారు కఠినముగా ఉండడానికి గల కారణం నేను సున్నితముగా ఉండడమే. నేను ఎవరినైన గట్టిగా మందలించినచో వారు నన్ను అతనితో సున్నితముగా నడుచుకొమ్మని చెప్పుటకు ప్రయత్నించెవారు. నేను ఎవరితోనైన సున్నితముగా వ్యవహరించినచో వారితో కఠినముగా వ్యవహరించమని చెప్పుటకు ప్రయత్నించెదరు" అని నచ్చజెప్పారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను పిలిపించారు. వారిని కూడ హజ్రత్ ఉమర్ రజిను గూర్చి తమ అభిప్రాయాన్ని తెల్పమని కోరారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి " వారి అంతరాత్మ వారి బాహ్యము కంటే గొప్పది. మాలో వారి వలే ఎవరు కూడ లేరు" అని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారి ఇరువురు అనుచరులతో ఇలా అన్నారు. నేను మీతో చర్చించిన విషయాన్ని గూర్చి మరొకరికి తెలియజేయకండి అని నచ్చజెప్పి మరల ఇలా అన్నారు. ఒకవేళ నేను హజ్రత్ ఉమర్ రజిను వదిలి పెట్టినచో నేను హజ్రత్ ఉస్మాన్ రజి కంటే ముందుకు వెళ్ళలేక పోతున్నాను. మీ ఏ వ్యవహారంలో మీకు ఎలాంటి లోటు రాన్వికుండా చూసుకునే బాధ్యత వారిదే. ఇక నా ఆకాంక్ష ఏమిటనగా నేను మీ ఈ వ్యవహారాల నుండి దూరంగా ఉండాలి అని అనుకుంటున్నాను. ఇక నేను మీ పూర్వీకులలో చేరాలనుకుంటున్నాను. హజ్రత్ అబూబకర్ రజి అనారోగ్యముగా ఉన్న రోజులలో హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఒకసారి హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చి " మీరు రజి హజ్రత్ ఉమర్ రజిను ప్రజలకు ఖలీఫాగా నియమించినట్లు తెలిసింది. నిజానికి వారి వ్యవహారమును మీరు చూస్తూనే ఉన్నారు. మీరు ఉండగానే వారు ప్రజలతో ఏ విధముగా వ్యవహరిస్తున్నారో చూస్తున్నారు. అలాంటిది వారు ఒక్కరే ఉన్నప్పుడు ఇంకా ఎలా వ్యవహరిస్తారో ఎవరికి తెలుసు. మీరు మీ దేవున్ని కలుసుకుంటారు. అతడు మిమ్ములను మీ పాలన గూర్చి అడుగుతాడు. అనగా అల్లాహ్ తాలా మిమ్ములను మీరు ప్రజలతో వ్యవహరించిన విధానమును గూర్చి అడుగుతాడు" అని హెచ్చరించినట్లు అడిగారు. అప్పటి వరకు పడుకొని ఉన్న హజ్రత్ అబూబకర్ రజి నన్ను కూర్చోబెట్టండి అని అన్నారు. వారిని కూర్చోబెట్టారు. వారు సహాయంతో కూర్చున్నారు. ఆపై " ఏంటి, నీవు నన్ను అల్లాహ్‌పేరుతో భయపెట్టాలనుకుంటున్నావా?. నేను నా అల్లాహ్‌ను కలిసినప్పుడు అతడు నన్ను ప్రశ్నించుతాడు. అందుకు నేను అతనితో నీ దాసులలో అందరి కంటే ఉత్తమమైన దాసుడిని నీ దాసులకు ఖలీఫాగా నియమించాను అని సమాధానం ఇస్తాను" అని సమాధానం ఇచ్చారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖుల్ ఇబ్నే కసీర్ సంపుటి 2, పుట 272-273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ ఘటనను గూర్చి చారిత్రత్మాక గ్రంథాల ఆధారముగా ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయం సమీపించినప్పుడు ఎవరిని ఖలీఫాగా ప్రకటించాలని వారు రజి అనుచరులతో సంప్రదింపులు జరిపారు. అనుచరులలో అధికులు హజ్రత్ ఉమర్ రజి గారి నాయకత్వంను గూర్చి అభిప్రాయాన్ని తెలిపారు. కొందరు మాత్రమే హజ్రత్ ఉమర్ రజి కఠిన స్వభావులు, కావున ప్రజలపై ఎక్కడ దౌర్జన్యం చేస్తాడో ఆలోచించండి అని అభ్యంతరం తెలిపారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి "వారిపై బాధ్యత లేనంత వరకే వారిలో ఈ కఠినత్వం ఉంటుంది. ఇప్పుడు వారికి బాధ్యతలను అప్పగిస్తున్నాము కావున వారి కఠిన స్వభావం కూడ పరివర్తనం చెందుతుంది" అని నచ్చజెప్పారు. అలా అనుచరులందరు హజ్రత్ ఉమర్ రజిను ఖలీఫాగా స్వీకరించారు. వారి అనగా హజ్రత్ అబూబకర్ రజి గారి ఆరోగ్యం చాలా అస్వస్థతగా ఉన్నంది కావున హజ్రత్ అబూబకర్ రజి తమ శ్రీమతి అస్మా సహాయంతో ఒకవైపు వారి రజి కాళ్ళు తప్పటడుగులు వేస్తున్నా, వారి రజి చేతులు వణుకుతున్నా కూడ వారు రజి మస్జిద్‌లోకి వచ్చారు. ముసల్మానులందరిని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు: ఒకవేళ నేను మృతి చెందినచో మీకు ఖలీఫాగా ఎవరు కొనసాగుతారు? అనే అంశంను గూర్చి నేను చాలా రోజులుగా ఆలోచిస్తున్నాను. అలా చాలా రోజులు ఆలోచించిన తరువాత, దుఆలు చేసిన తరువాత హజ్రత్ ఉమర్ ను ఖలీఫాగా ప్రకటించినచో బాగుటుంది అనే విషయం అర్థమైనది. కావున నేను మృతి చెందిన తరువాత ఉమర్ మీ ఖలీఫాగా కొనసాగుతారు.

అందుకు అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మయీన్‌లు మరియు ఇతర ముసల్మానులు ఆ నాయకత్వంను అంగీకరించారు. అలా హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ రజి బైఅత్ చేశారు.

(ఖిలాఫతే రాషిదహ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 483-484)

ఈ అంశంలో భాగంగానే మరొక చోట పేరును ఎందుకు ప్రస్తావించారు? అనే ఆరోపణకు సమాధానంను ఇస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వివరించారు: 'జాతి ప్రజలు ఎన్నుకున్నప్పుడే ఒకరు ఖలీఫాగా కొనసాగుతారు కాని హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజి పేరును ఎందుకు ప్రస్తావించారు? అని అడిగినచో అందుకు సమాధానం ఏమిటనగా, వారురజి కేవలం తమ

అభిప్రాయంతోనే పేరును ప్రస్తావించలేదు. ఇందుకోసం ముందుగా అనుచరులతో సంప్రదింపులు జరిపినట్లు ఆధారాలు కూడ ఉన్నాయి. ఈ ప్రక్రియలో వ్యత్యాసం ఏమిటనగా, ఇతర ఖలీఫాలను అప్పటి ఖలీఫా మృతి చెందిన తరువాత ఎన్నుకున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజిను మాత్రం హజ్రత్ అబూబకర్ రజి గారి ముందే ఎన్నుకున్నారు. ఆ తరువాత వారు రజి అంతటితోనే చాలించలేదు." అనగా హజ్రత్ అబూబకర్ రజి ఆ ఎన్నికనే సంతృప్తిగా భావించలేదు. చాలు అని అనుకోలేదు. " కొంత మంది అనుచరులతో సంప్రదింపులు జరిపిన తరువాతనే వారు రజి హజ్రత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్‌ను ప్రకటించలేదు. వారు రజి తీవ్ర అనారోగ్యంతో ఉన్నాకూడ, వారు రజి తమ శ్రీమతి సహాయంతో మస్జిద్‌కు చేరుకొని సమావేశపర్చిన ప్రజలందరిని ఉద్దేశించి ఓ ప్రజలారా! నేను అనుచరులతో సంప్రదింపులు జరిపిన తరువాత నా తరువాత ఖలీఫాగా ఉమర్ రజి నిర్ణయించాను. కావున మీకు వారి ఖిలాఫత్ ఇష్టమేనా? అని అడిగారు. అందుకు ప్రజలందరు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కావున ఇది కూడ ఒకరకమైన ఎన్నికయే అనబడుతుంది."

(ఖిలాఫత్ రాషిదహ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 555)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు అనారోగ్యంగా ఉన్నప్పుడు చేసిన వసియ్యత్‌ను గూర్చి తారీఖే తిబ్రిలో ఈ విధముగా లిఖించబడియున్నది. హజ్రత్ అబూబకర్ రజి అస్వస్థత మరియు మరణంను గూర్చి ఇలా పేర్కొన్నారు. హజ్రత్ అబూబకర్ రజి అనారోగ్యంగా ఉండడం వలన వారి రజిని జమాది ఉల్ ఆఖిర్ మాసపు 7వ తేది సోమవారం రోజున ఉదయం వారు రజి స్నానం చేశారు. ఆ రోజు చాలా చలిగా ఉన్నది. ఆ కారణం చేత వారి రజికి జ్వరం వచ్చింది. ఆ జ్వరం 15 రోజుల వరకు అలాగే ఉన్నది. ఆ క్రమంలో వారు నమాజ్ కోసం కూడ బయటికి రాలేక పోయారు. హజ్రత్ ఉమర్ రజిను నమాజ్ చదువించమని వారు రజి ఆదేశించారు. ప్రజలు వారి రజిని పరామర్శించుటకు వచ్చేవారు. కాని రోజు రోజుకు వారి ఆరోగ్యం క్షీణిస్తూనే ఉండేది. ఆ రోజులలో హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుకరించిన గృహంలోనే ఉండేవారు. ఆ గృహము హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి గృహానికి ఎదురుగా ఉండేది. అనారోగ్య సమయంలో హజ్రత్ ఉస్మాన్ రజి గారే వారి రజికి చికిత్స చేసేవారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 348, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2012)

వారు రజి 15 రోజుల వరకు అనారోగ్యముగానే ఉన్నారు. ఎవరో ఒకరు మీరు వైద్యున్ని పిలిపించి వైద్యం చేయించుకోండి మీ ఆరోగ్యం కుదుట పడుతుంది అని సలహా ఇచ్చారు. అందుకు వారు రజి " వైద్యుడు నన్ను పరీక్షించాడు" అని తెలిపారు. అప్పుడు అలాగైనచో అతడు మీకు ఏమి చెప్పాడు అని ప్రజలు అడిగారు. అందుకు వారు రజి " అతడు నాతో ఇన్ని అఫ్అలు మా అషాఉ అనగా నా అభిష్టం మేరకు నేను చేస్తాను అని అన్నాడు" అని తెలిపారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 347, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2012)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి అనారోగ్యంనకు గురైనప్పుడు ప్రజలు వారితో " మేము మీ కోసం వైద్యుడని పిలిపించమా? "అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి "ఆ వైద్యుడు నాతో ఇన్ని ఫఅలున్ ల్లిమా ఉరీదు అనగా నేను ఏదైతే కోరుకుంటానో దానినే చేస్తాను అని అన్నాడు" అని తెలిపారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 148, అబూబకర్ సిద్ధీఖ్, జికర్ వసియ్యత్ అబూబకర్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

మొత్తానికి వారు తెల్పిన అర్థమేమనగా అల్లాహ్ తాలా నన్ను తన వద్దకు పిలిపించుకోవడానికి ఇష్టపడుచున్నాడు కావున ఏ వైద్యుడి అవసరం లేదు అని తెలిపారు.

హజ్రత్ అబూబకర్ రజి హిజ్రి 13వ సంవత్సరం, జమాది ఉల్ ఆఖిర్ మాసపు 22వ తేది మంగళవారం సాయంత్రంన 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. వారి రజి గారి ఖిలాఫత్ కాలంను 2 సంవత్సరాల 3 నెలల 10 రోజులుగా చెప్పుకోవచ్చును. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 151, అబూబకర్ సిద్ధీఖ్, జికర్ వసియ్యత్ అబూబకర్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి పెదాల నుండి వెలువడిన చివరి మాటలు ఏమిటనగా, అవి ఖుర్‌ఆన్ కరీం యొక్క ఈ శుభప్రదమైన సూక్తి పదాలు. తవప్ఫని ముస్లిమన్ వ్వ అల్ హిఖ్ని బిస్సాలిహీన్ (యూసూఫ్:102) అనగా విధేయుడిగా ఉన్న స్థితిలోనే నాకు మరణాన్ని ప్రసాదించుము. నన్ను సంస్కర్తల పరిధిలోకి చేర్చుము. (అబూబకర్ సిద్ధీఖ్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 478, ఇస్లామీ కుతుబ్ ఖాన లాహోర్)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి ఉంగరంపై నిఅమల్ ఖాదిరుల్లాహ అనగా ఎంతటి శక్తి వంతుడైన అల్లాహ్ అనే పదాలు ఉండేవి.

(తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 158, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఇలా మాతో " నా స్నానం, శవ వస్త్రధరణ పూర్తి అయినా తరువాత ఇంకా ఏమైన మిగిలి ఉందా? లేదా? అని చూడండి. మిగిలిన వస్తువులను హజ్రత్ ఉమర్ రజికు అప్పగించడం జరిగింది. ఒకవేళ ఏమైన ఉన్నా కూడ వాటిని హజ్రత్ ఉమర్ రజికు పంపించండి. సమాధి ప్రక్రియను గూర్చి ఇలా తెలిపారు. ఆ సమయంలో నా శరీరంపై ఉన్నటు వంటి వస్త్రాలను ఉతికి శుభ్రం చేసి వేరొక వస్త్రముతో సమాధి చేయండి. అప్పుడు హజ్రత్ ఆయిషా రజి అవి పాత దుస్తువులు కదా! శవ వస్త్రానికి క్రొత్తవి కావాలని కదా! అని అడిగారు. అందుకు వారు రజి క్రొత్త బట్టల కోసం మృతుల కంటే ప్రాణాలతో ఉన్నవారే ఎక్కువ అర్హులు అని అన్నారు. (సీరస్సహాబ, సంపుటి 1, పుట 50, దారుల్ ఇషాఅత్ కరాచి) క్రొత్త వస్త్రాలను ప్రాణాలతో ఉన్న వారికి ఇచ్చినచో బాగుంటుంది.

హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజిఈ విధముగా వసియ్యత్ చేశారు. వారి రజిని వారి శ్రీమతి హజ్రత్ అస్మా బిన్త్ అమీస్ యే స్నానం చేయించాలని కోరారు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి కుమారుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ సహకరించారు వారి రజి కోసం రెండు వస్త్రాలలోనే ఉపయోగించారు. మరొక కథనములో మూడు వస్త్రాలని గలదు. అందులో ఒక వస్త్రం స్నానం చేయించడానికి వాడినది. ఆ తరువాత వారి రజిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మంచంపై పడుకోబెట్టారు. ఈ మంచంపై హజ్రత్ ఆయిషా రజి పడుకునేవారు. ఈ మంచం సహాయంతోనే వారి జనాజను తీసుకవెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి మరియు మెంబర్ మధ్యలో వారి రజి జనాజ నమాజ్‌ను చదువించారు. వారి రజి ని రాత్రివేళలో ఆ గదిలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కనే సమాధి చేశారు. వారి తలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజాలకు సమానంగా పెట్టడం జరిగింది.

(ముస్తద్రికుల్ హాకీం, భాగం 3, పుట 66, హదీస్ 4409, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

సమాధి సమయంలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, హజ్రత్ తల్హా బిణ్ అబ్దుల్లాహ్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజిలు సమాధిలోకి దిగారు. ఇబ్నే షహాబ్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజిను రాత్రివేళ సమాధి చేశారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 156, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ సాలిం బిన్ అబ్దుల్లాహ్ రజి తమ తండ్రిని ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారనే బాధయే హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి మరణానికి కారణమైనది. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత నుండే వారి ఆరోగ్యం క్రమ క్రమంగా క్షీణించసాగింది. అలా అలా వారు చివరికి మృతి చెందారు.

(ముస్తద్రికుల్ హాకిం, భాగం 3, పుట 66, హదీస్ 4410, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

కొందరు జీవిత చరిత్రకారులు ఇలా పేర్కొన్నారు. ఒక యూదురాలు విషం కల్పి పెట్టిన భోజనమే వారి రజి మరణానికి కారణమైనది. కాని సాధారణముగా మిగిలిన జీవితచరిత్ర కారులు ఈ విషయాన్ని ఖండిస్తున్నారు.

(సీరత్ సయ్యదినా సిద్దీఖే అక్బర్, ఉమర్ అబూ న్నసర్, (అనువాదం) పుట 726, ముష్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయం సమీపంనకు చేరుకోగా, వారు రజి ఇది ఏ రోజు? అని అడిగారు. ప్రజలు సోమవారం అని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఒకవేళ నేను ఈ రోజు చనిపోయినచో రేపటి కోసం మీరు ఎదురు చూడకండి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమీపంలో ఉన్న పగలు గాని రాత్రి గాని చాలా ప్రియమైనది అని తెలిపారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి

1, పుట88, ముసన్నిద్ అబూబకర్ సిద్దీఖ్ హదీస్ 45, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998) అనగా హుజూర్ (స)కు సమీపంలో సమాధి చేయబడినచో బాగుటుందని అర్థం.

హజ్రత్ అబూబకర్ రజితమ ఆస్తిని గూర్చి “ నా తరువాత ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా ఆ ఆస్తిని పంపకాలు చేయండి” అని తెలిపారు.

(సీరత్ ఖులఫాయే రాషిదీన్, రచయిత ముహమ్మద్ ఇల్యాస్ ఆదిల్ , పుట 152, ముస్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)

అదే విధముగా మరొక కథనములో ఈ విధముగా గలదు. వారు రజి తమ ఆస్తి మరియు సంపదలో నుండి 5వంతును వారసులు కాని బంధువు మిత్రుల కోసం కేటాయించారు. (అబూబకర్ సిద్దీఖ్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 475, ఇస్లామీయ కుతుబ్ ఖాన లాహోర్)

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారి శ్రీమతులు మరియు పిల్లలను గూర్చి ఈ విధముగా పొందుపర్చబడింది. వారి రజి కి 4గురు శ్రీమతులు. మొదటి శ్రీమతి పేరు: ఖుతైలహ్ బిన్తే అబ్దుల్ ఉజ్జా గారు. వీరు ఇస్లాంను స్వీకరించిన విషయంలో భిన్న కథనాలున్నాయి. వీరి ద్వారా హజ్రత్ అబ్దుల్లాహ్ రజి మరియు హజ్రత్ అస్మా రజి లు జన్మించారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి మూర్ఖత్వపు కాలంలోనే విడాకులు ఇచ్చినట్లు గలదు. వీరు ఒకసారి మదీనాలో హజ్రత్ అస్మా రజి అనగా తమ కుమార్తే వద్దకు కొంత నెయ్యి మరియు పనీర్‌ను బహుమానంగా తీసుకరాగా, వారు అనగా హజ్రత్ అస్మా రజి ఆ బహుమానంను తీసుకోకుండా తిరస్కరించారు. వారిని ఇంట్లోకి కూడ రానివ్వలేదు. ఆపై ఈ ఆంశంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగి తెలుసుకొమ్మని హజ్రత్ ఆయిషా రజికు సమాచారంను పంపారు. హజ్రత్ ఆయిషా రజితో “నా తల్లి నా వద్దకు వచ్చింది, నాకు బహుమానంను తీసుకవచ్చింది. నేను మాత్రం వారిని ఇంట్లోకి కూడ రానివ్వలేదు. ఈ విషయంలో ఏమి చేయాలి?” అని అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం “వారిని ఇంట్లోకి రానివ్వండి, వారి బహుమానంను స్వీకరించండి” అని తెలిపారు.

రెండవ శ్రీమతి పేరు: హజ్రత్ ఉమ్మే రూమాన్ బిన్తే ఆమిర్ రజి. వీరు కినఆన బిన్ ఖుజైమా తెగకు చెందినవారు. వారి మొదటి భర్త పేరు హారిస్ బిన్ సఖబర కాగా, వారు మక్కాలోనే మృతి చెందిన తరువాత వీరు హజ్రత్ అబూబకర్ రజి బంధంలోకి వచ్చారు. వారు ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేశారు. ఆపై మదీనాకు ప్రస్థానం చేశారు. వీరి రజి ద్వారా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి మరియు హజ్రత్ ఆయిషా రజిలు జన్మించారు. వీరు హిజ్రి 6వ సంవత్సరంలో మదీనాలోనే మృతి చెందారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా వీరిని సమాధి చేయుటకు సమాధిలోకి దిగారు. ఆపై వారి మన్నింపు కోసం దుఆ చేశారు.

మూడవ శ్రీమతి పేరు:హజ్రత్ అస్మాబిన్తే ఉమైస్ బిన్ మఅబద్ బిన్ హారిస్ రజి. వీరికి ఉమ్మే అబ్దుల్లాహ్ అనే పేరు కూడ గలదు. వీరు ముసల్మానులు దారే అర్కమ్‌లోకి ప్రవేశించడానికి ముందే ఇస్లాంను స్వీకరించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేశారు. వీరు ప్రారంభ కాలపు ప్రస్థానం చేసిన వారిలో ఒకరు. వీరు తన భర్త హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ రజితో కలిసి మొదట ఎబిసీనియాకు ప్రస్థానం చేశారు. మరల అక్కడి నుండి కలిసి మదీనాకు ప్రస్థానం చేసి వచ్చారు. హిజ్రి 8వ సంవత్సరంలో జరిగిన మౌత యుద్ధంలో హజ్రత్ జాఫర్ రజి అమరుడైనందున వీరిని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు వివాహం చేసుకున్నారు. వీరి ద్వారా ముహమ్మద్ బిన్ అబూబకర్ జన్మించారు.

నాలుగవ శ్రీమతి పేరు: హజ్రత్ హబీబ బిన్తే ఖారిజ బిన్ జైద్ బిన్ అబూ జుహైర. వీరు అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగకు చెందిన వారు. వీరు హజ్రత్ అబూబకర్ రజి మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి ఒక గ్రామమంలో వీరితో ఉండేవారు. వీరి ద్వారా హజ్రత్ అబూబకర్ రజి కుమార్తే ఉమ్మే కుల్సూమ్ జన్మించారు. ఉమ్మే కుల్సూమ్ హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన కొన్ని రోజులకు జన్మించారు.

సంతాన పరంగా ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తేలు గలరు. మొదట హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజి జన్మించారు. వీరు రజి హజ్రత్ అబూబకర్ రజి గారి పెద్ద కుమారుడు. వీరు రజి హుదైబియా రోజున ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత ఇస్లాంపై నిలకడగా ఉన్నారు. వీరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం లభించింది. వీరి ధైర్య సాహసాలు చాలా ప్రాచుర్యం పొందాయి. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు రజి చాలా ప్రశంసించబడ్డారు.

రెండవ కుమారుడు హత్రజ్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయునప్పుడు కీలక పాత్రను పోషించారు. వీరు రోజంతయు మక్కాలో తిరుగుతూ మక్కాకు చెందిన వార్తలన్నింటిని సేకరించి రాత్రి సమయంలో ఎవరికి కనిపించకుండా గుహ వద్దకు చేరుకొని ఆ వార్తలన్నింటిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలకు వినిపించేవారు. ఉదయం కాగానే తిరిగి మక్కాకు వెళ్ళేవారు. తాయిఫ్ యుద్ధంలో వీరికి ఒక బాణం తగలడం వలన గాయమైనది. ఆ గాయం మానక పోవడంతో చివరికి వారు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో అమరత్వంను పొందారు.

మూడవ కుమారుడు ముహమ్మద్ బిన్ అబూబకర్. వీరు హజ్రత్ అస్మా బిన్తే ఉమైస్‌కు జన్మించారు. హజ్జతుల్ విదా సమయంలో జుల్ హులైఫాలో వీరు జన్మించారు. హజ్రత్ అలీ రజి ఒడిలో వీరు పెరిగారు. హజ్రత్ అలీ రజి తమ కాలంలో వీరిని ఈజిప్ట్‌కు గవర్నర్‌గా నియమించారు. వీరు అక్కడే హతమార్చబడ్డారు. కొన్ని కథనాలలో హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారిలో వీరి పేరు ఉన్నది అని, అందుకే వారిని హతమార్చినారని చెబుతుంటారు. నిజం దేవునికి తెలుసు.

వారి రజి పిల్లలలో 4వ సంతానం హజ్రత్ అస్మా బిన్తే అబూబకర్ రజి. వీరు రజి జాతున్నతాఖైన్ అనే పేరుతో ప్రాచుర్యంను పొందారు. వీరు హజ్రత్ ఆయిషా రజి కంటే వయస్సులో పెద్దవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి జాతున్నతాఖైన్ అనే బిరుదుతో సత్కరించారు. ఎందుకనగా ప్రస్థాన సమయంలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు తమ తండ్రిగారి కొరకు ఏర్పాటు చేసిన అన్నపానియాల సంచిని కట్టుటకు తమ నడుముకు ఉన్నటువంటి నాడను ఇచ్చారు. భోజనం కోసం ఏర్పాటు చేసిన సామాగ్రి సంచిని వీరి నడుము యొక్క నాడతోనే కట్టి ఇచ్చారు. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజితో వీరి వివాహం జరిగింది. వీరు గర్భవతిగా ఉన్న సమయంలోనే మదీనాకు ప్రస్థానం చేశారు. ప్రస్థానం తరువాత వీరికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి జన్మించారు. ప్రస్థానం చేసిన తరువాత జన్మించు పిల్లలలో వీరు మొదటి బాలుడు. హజ్రత్ అస్మా రజి 100 సంవత్సరాల వయస్సును పొందారు. వీరు హిజ్రి 77వ సంవత్సరంలో మక్కాలో మృతి చెందారు.

ఐదవ సంతానం విశ్వాసులకు తల్లి అయినా హజ్రత్ ఆయిషా బిన్తే అబూబకర్ రజి గారు. వీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణి. వీరు రజి మహిళలందరిలోనే ఎక్కువ విద్యావంతురాలు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి ఉమ్మే అబ్దుల్లాహ్ అని నామకరణం చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వీరితో చాలా ఆదర్శవంతమైన అభిమానం ఉండేది. ఇమాం షాఫి రహ గారు ఇలా తెలిపారు. ఎవరైన ఏదైన కథనాన్ని హజ్రత్ ఆయిషా రజిను ఆధారం చేసుకొని ఉల్లేఖించినచో వారు అట్టి కథనాన్ని అల్లాహ్ అభిమాని యొక్క ప్రియనేస్తం సిద్దీఖా బిన్తే సిద్దీఖ్ గారు తెల్పినట్లుగా పేర్కొనేవారు. వారి పవిత్రతను గూర్చి అల్లాహ్ తాలా సాక్ష్యాన్ని అవతరించాడు.

వీరు రజి హిజ్రి 57వ సంవత్సరంలో 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మరి కొన్ని కథనాల ప్రకారం వీరు రజి హిజ్రి 58వ సంవత్సరంలో మృతి చెందారని గలదు.

ఆరవ సంతానం ఉమ్మే కుల్సూమ్ బిన్తే అబూబకర్ రజి. వీరు అన్సార్‌కు చెందిన హజ్రత్ హబీబ బిన్తే ఖారిజకు జన్మించారు. హజ్రత్ అబూబకర్ రజి తమ మరణ సమయంలో హజ్రత్ ఆయిషా రజితో వీరు నీ ఇద్దరు సోదరులు, నీ ఇద్దరు సోదరీమణులు అని వారిని పరిచయం చేశారు. అందుకు హజ్రత్ ఆయిషా రజి నా సోదరి అస్మా నాకు తెలుసు మరి ఇంకో సోదరి ఎవరు? అని అడిగారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారితో ఖారిజ గర్భంలో ఉన్నది అని చెప్పారు. అనగా అప్పటి వరకు వీరు జన్మించలేదు. జన్మించేవారు కూతురు అని తెలుసుకున్నారు. ఆపై ఇలా అన్నారు. ఆమేకు కూతురే జన్మిస్తుందని నా మనస్సు చెబుతుంది. కావున కూతురే జన్మించింది. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత ఉమ్మే కుల్సూమ్ జన్మించారు. ఉమ్మే కుల్సూమ్ వివాహం హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజితో జరిగింది. వీరు జమల్ యుద్ధం అమరులైనారు.

(సయ్యదినా అబూబకర్ రజి వ్యక్తిత్వం, వ్యవహారశైలి. డాక్టర్ సేలాబి, అనువాదం పుట 48-52, అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్, జిల్లా ముజఫర్ ఘడ్, పాకిస్తాన్) ( అల్ బిదాయత్ వన్నిహాయతు, సంపుటి 8, పుట 99, హిజ్రి 58, మిమ్మన్ తవఫ్ఫి ఫి హాజ సనతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001) (ఉసదుల్ ఘాబా, సంపుటి 5, పుట98, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

(అసాబ సంపుటి 8, పుట 392, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

మరికొన్ని కథనాలలో హజ్రత్ అబూబకర్ రజి గారి ఒక కుమార్తె వివాహం హజ్రత్ బిలాల్ రజితో జరిగిందని కూడ గలదు. ఆ కుమార్తె హజ్రత్ అబూబకర్ రజి గారి నలుగురు శ్రీమతులలో ఒక శ్రీమతి యొక్క మొదటి భర్త కూతురు అని కూడ పేర్కొనడం జరిగింది. (సీరత్ సయ్యదినా సిద్ధీఖే అక్బర్ రజి, ఉమర్ అబూ న్నసర్, (అనువాదం) పుట 647, ముష్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)

వారు రజి ఏ విధముగా పరిపాలన కొనసాగించేవారు ఆనే ఆంశాలను మరియు వారి పాలన వ్యవస్థలను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హజ్రత్ అబూబకర్ రజికు ఏదైన సమస్య వచ్చినచో, ఏ విషయంలోనైన సలహా తీసుకోవాలనుకున్నచో, సలహా దారుల ఆవశ్యకతను గుర్తించినచో, ధర్మశాస్త్ర పరమైన సందేహాలు ఎదురైనచో వారు రజి ముహాజిర్ మరియు అన్సార్‌లలో హజ్రత్ ఉమర్‌రజిను, హజ్రత్ఉస్మాన్ రజిను, హజ్రత్ అలీ రజిను, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజిను, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజిను పిలిపించేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 267, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012) లేదా కొన్ని సందర్భాలలో అధిక సంఖ్యలో ముహాజిర్ మరియు అన్సార్‌లను ఏకం చేసేవారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి షావిరుహుం (ఆలే ఇమ్రాన్: 160)ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: ఈ పదాన్ని పరీక్షించి చూడుము. సలహా తీసుకొను వారు ఒక్కరు మాత్రమే ఇద్దరు కాదు. కాని ఎవరి నుండి అయితే సలహా తీసుకోబడునో వారు ముగ్గురి కంటే ఎక్కువై ఉండాలి. ఆ తరువాత ఆ సలహాను పున:పరిశీలించుకోవాలి. ఆ తరువాత ఈ ఆదేశం గలదు: ఫ ఇజా అజంత ఫతవక్కల్ అల ల్లాహి (ఆలే ఇమ్రాన్:160) ఏ నిర్ణయమైతే తీసుకోవడం జరుగుతుందో దానిని పూర్తి చేయాలి. ఒకరి కోసం ఆగకూడదు. అనగా సలహా తీసుకొను వ్యక్తి సలహా తీసుకొన్న తరువాత ఆ సలహాను పున: పరిశీలించి అందుకు అనుగుణముగా ఆచరించవలెను. ఇతరుల కోసం దాటవేయకూడదు. మరల వారు రజి ఇలా వ్రాసారు: హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఈ సంకల్పపు దృశ్యాలు మనకు చాలా కనిపిస్తుంటాయి. ప్రజలు ధర్మభ్రష్టత్వమును ఆవలంభించు చున్నప్పుడు ఉసామా రజి నాయకత్వంలో బయలుదేరుచున్న సైన్యాన్ని నిలుపమని వారి రజికి సలహా ఇవ్వడం జరిగింది. కాని వారు రజి మాత్రం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపుటకు సిద్ధము చేసిన సైన్యాన్ని వెనుకకు పిలువలేను అని, అలా చేయి అధికారం అబూ ఖుహాఫా కుమారుడికి ఏ మాత్రం లేదు అని సమాధానం ఇచ్చారు. కాని కొందరిని మాత్రం మదీనాకు పిలిపించుకున్నారు. ఈ క్రమంలోనే వారు రజి ఆ సైన్యంలో ఉన్నటు వంటి హజ్రత్ ఉమర్ రజిను వెనుకకు పిలుచుకున్నారు.

ఆ తరువాత జకాత్ విషయంలో కూడ ధర్మభ్రష్టుల కాకుండా ఉండడం కోసం జకాత్‌ను తొలిగించమని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఒకవేళ వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒంటెను కట్టివేసే త్రాడును జకాత్‌గా చెల్లించేవారైనచో నేను వారి నుండి దానిని కూడ తీసుకుంటాను. ఒకవేళ మీరందరు నన్ను వదిలి వెళ్ళుచున్నచో వెళ్ళిపోండి. ధర్మభ్రష్టులకు అడవి క్రూరమృగాలు తోడైనా సరే నేను ఒక్కడినే వాటిఅన్నింటితో యుద్ధం చేస్తాను అని సమాధానం ఇచ్చారు. ఇది దృఢ సంకల్పం యొక్క ఆదర్శం. ఆ తరువాత ఏం జరిగిందో మీ అందరికి తెలుసు. హజ్రత్ అబూబకర్ రజి గారి సంకల్పం ఇది. ప్రజల సలహాలు వేరుగా ఉండేవి. కాని ఏమైంది. ఏ దృఢ సంకల్పాన్ని వారు రజి ప్రదర్శించారో వారి రజి ఆ దృఢ సంకల్పం వలనే అల్లాహ్ తాలా వారిపై విజయ ద్వారాలు తెరిచారు. గుర్తుంచుకోండి! దేవునితో మానవుడు భయపడినప్పుడు, ప్రజల భయం అట్టి వ్యక్తి మనస్సుపై ఎలాంటి ప్రభావాన్ని చూపదు.

(మన్సబే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2, పుట 58)

ఇది ఖిలాఫత్ యొక్క అధిష్టానపు వాస్తవికత.

బైతుల్ మాల్ వ్యవస్థ స్థాపన. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలంలో యుద్ధ సంపద, 5వ భాగం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బహుకరించిన ధనం, జకాత్ సంపద మొ॥నవి చేరడంతోనే హుజూర్ (స) అందరి ముందు మస్జిద్‌లో కూర్చొని ఆ సంపదను పంచిపెట్టేవారు. ఆ రూపంలో బైఅతుల్ మాల్ వ్యవస్థ దైవ ప్రవక్త (స) కాలంలో ప్రారంభించబడిందని చెప్పవచ్చును. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో విజయాల వలన ఇతర పద్దులే గాకుండా యుద్ధ సంపద మరియు జిజియా ధనం అధిక సంఖ్యలో జమా కావడం మొదలైనది. ఆధాయం పెరిగింది. హజ్రత్ అబూబకర్ రజికు ఒక బైతుల్‌మాల్ శాఖను స్థాపించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. తద్వారా ఖర్చులు మరియు పంపకాలు అయ్యేవరకు ఆ సంపదను నిల్వ ఉంచవలసి వచ్చేది. ఈ క్రమంలో వారు రజి ప్రముఖ అనుచరులతో సంప్రదింపులు జరిపి ఇందుకోసం ఇక గృహాన్ని కేటాయించారు. కాని ఈ బైతుల్ మాల్ కార్యాలయం పేరుకు మాత్రమే స్థాపించబడినట్లు అయింది. ఎందుకనగా హజ్రత్ అబూబకర్ రజి ధనమును, ఖైదీలను రావడంతోనే పంచిపెట్టేవారు. ఇలా ఎల్లప్పుడు చేసేవారు.

మరికొన్ని కథనాల ప్రకారం ఆర్థిక శాఖకు చెందిన బాధ్యతలు హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు అప్పగించినట్లు గలదు.

(అష్ర ముబష్షిరహ్, బషీర్ సాజిద్, పుట 181, అల్ బదర్, పబ్లికేషన్స్, లాహోర్ 2000)

ప్రారంభంలో హజ్రత్ అబూబకర్ రజిసుఖ్ లోతట్టు ప్రాంతంలో బైతుల్ మాల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దానికి ఎలాంటి కాపాల దారులను నియమించ లేదు. ఈ సుఖ్ అనే ప్రాంతం మదీనా యొక్క సమీప గ్రామంలోని మరియు మస్జిదే నబ్వీ నుండి సుమారు 2 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ప్రాంతం. ఒకసారి ఒకరు మీరు బైతుల్ మాల్ కార్యాలయానికి కాపాల దారులను ఎందుకు నియమించలేదు? అని అడిగారు. అందుకు వారురజి దాని కాపల కోసం ఒక తాళం సరిపోతుంది అని సమాధానం ఇచ్చారు. అనగా తాళం వేసి ఉంది, సరిపోతుంది అని అన్నారు. ఎందుకనగా బైతుల్ మాల్‌లో ప్రోగు చేసిన సంపదను వారు రజి వెంటనే పంచిపెట్టేవారు. అధిక సమయం ఆ కార్యాలయం ఖాళిగానే ఉండేది. అలా చివరికి పూర్తిగా ఖాళి అయిపోయింది. ఆ తరువాత వారు రజి మదీనాకు మకాం మార్చిన తరువాత వారు తమ గృహంలోనే బైతుల్ మాల్ కార్యాలయాన్ని నిర్వహించారు. వచ్చిన సంపదను వచ్చినట్లు పంచిపెట్టడమే వారి అలవాటు. అందుకే ఆ కార్యాలయం ఖాళిగా ఉండేది. పంచిపెట్టునప్పుడు ప్రతి ఒక్కరికి సమానంగా ఇచ్చేవారు. ఆ సంపదతోనే వారు రజి ఒంటెలను, గుర్రాలను, ఆయుధాలను కొనుగోలు చేసి పంచిపెట్టేవారు. ఒకసారి వారు రజి గ్రామీణ ప్రాంత ప్రజల నుండి దుప్పట్లను కొనుగోలు చేసి వాటిని మదీనాలోని వితంతువులకు పంచిపెట్టారు. (తారీఖుల్ ఖులఫా, అల్లామాసుయూతి, పుట 63-64, దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ 1999) (ఫ్రాంగ్ సీరత్ పుట 157, జవార్ అకాడమీ కరాచి) అనేక సార్లు పంచి పెట్టడం జరిగి ఉండవచ్చును. కాని ఈ విషయం మాత్రం కథనాలలో ఒక్కసారి మాత్రమే ప్రస్తావనకు వచ్చింది.

హజ్రత్ అబూబకర్ రజి కొరకు బైతుల్ మాల్ నుండి భృతిని నిర్ణయించుటను గూర్చి ఈ విధముగా లిఖించబడినది. హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారి అవసరాలను పూర్తి చేయడం కోసం బైతుల్ మాల్ నుండి భృతిని నిర్ణయించారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారు రజి ఇలా అన్నారు. నా వృతిని గూర్చి మరియు ఆ వృత్తి ద్వారానే నా కుటుంబ జీవనం కొనసాగుతున్న విషయం నా జాతి ప్రజలకు తెలుసు. నా ఆధాయంతో నేను చాలా సుఖముగా నా కుటుంబాన్ని పోషించుకునే వాడని. కాని ఇప్పుడు నేను ముసల్మానుల శ్రేయస్సు కొరకు పాటు పడుచున్నాను. కావున అబూబకర్ కుటుంబ సభ్యులు ఇక నుండి బైతుల్ మాల్ నుండి భృతిని తీసుకుంటారు. వారు అనగా అబూబకర్ ముసల్మానుల కొరకు ఆ ధనముతో వ్యాపారం చేయును, ఆ వ్యాపారం ద్వారా ఆ సంపదను రెట్టింపు చేయును.

(సహి బుఖారి, కితాబుల్ బుయూఉ, బాబ్ కసబు ర్రిజాల్ వ అమలహు హదీస్ సంఖ్య 2070)

ఈ క్రమంలోనే ముసల్మానులు వారి రజి కోసం సంవత్సరానికి 6వేల దిర్హములను భృతిగా నిర్ణయించారు. వారి రజి అవసరం మేరకే వారు నిర్ణయించుకున్నారని కొందరు పేర్కొన్నారు. వారు రజి ముందుగా పాలకుడిగా కొనసాగేవారు. అనగా ప్రభుత్వ పర్యవేక్షకుడిగా ఉండేవారు. అందుకే వారి ప్రజానికం వారి కొరకు ఈ ఖర్చులను కేటాయించింది. (అల్ కామిల్ ఫిత్తారీఖు లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 272, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత ఒక రోజు ఉదయం వేళ వారు మార్కెట్‌కు వెళుచున్నారు. వారి భుజాలపై బట్టల మూటలు గలవు. బట్టల వ్యాపారమే వారు చేసేవారు. వారి రజికి మార్గ మధ్యలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజిలు కలిసారు. వారు ఇరువురు ఓ రసూలుల్లాహ్ ఖలీఫా! మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారు? అని అడిగారు. అందుకు వారు రజి నేను బాజార్‌కు వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వారు ఇరువురు మీరు ఇదేం పని చేస్తున్నారు. ఇప్పుడు మీరు రజి ముసల్మానుల

వ్యవహారాలను చక్కబెట్టుటకు పాలకుడిగా నియమించబడ్డారు కదా! అని అడిగారు. అందుకు వారు రజి మరి నేను నా కుటుంబ సభ్యులకు ఏమి తినిపించాలి? అని అడిగారు. అప్పుడు వారివురు వారి రజితో మేము మీకు కూడ మీ భాగాన్ని కేటాయిస్తాము రండి అని వెనుకకు తీసుకవచ్చారు. (అత్తబ్ఖాతుల్‌కుబ్రా సంపుటి 3, పుట 137, అబూబకర్ సిద్దీఖ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

ఆ తరువాత వారి రజికు సంవత్సరానికి 3వేల దిర్హములను కేటాయించారు. మరి కొన్ని కథనాల మేరకు 6వేల దిర్హములను కేటాయించారని గలదు. ఈ విషయాన్ని నేను ముందే ప్రస్తావించాను. మరి కొంత మంది దృష్టిలో వారి ఖిలాఫత్ కాలం మొత్తం మీద వారికి 6వేల దిర్హములు కేటాయించినట్లు పేర్కొన్నారు.

అదే విధముగా జీవిత చరిత్ర గ్రంథ రచయితలు మాత్రం హజ్రత్ అబూబకర్ రజి బైతుల్ మాల్ నుండి తమకు తమ కుటుంబ సభ్యులకు అవసరం ఉన్నంత మేరకు భృతిని తీసుకున్నట్లు మరియు మరణ సమయానికి ఆ పూర్తి భృతిని తిరిగి ఇచ్చినట్లు ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ క్రమంలోనే ఒక కథనము ఈ విధముగాగలదు. వారి రజి మరణ సమయం సమీపించగానే వారు రజి తమ ఆస్తిని విక్రయించి వచ్చిన ఆధాయంతో తమ అవసరం నిమిత్తం తీసుకున్న భృతికి చెందిన మొత్తాన్ని తిరిగి బైతుల్ మాల్‌కు చెల్లించేలా వసియ్యత్ చేశారని పేర్కొనడం జరిగింది. (అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 272, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట143, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయం సమీపించగా వారు రజి హజ్రత్ ఆయిషా రజితో ఇలా అన్నారు. నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన నాటి నుండి నేటి వరకు జాతికి చెందిన దీనార్ గాని దిర్హమును గాని తీసుకోలేదు. నేను కేవలం సాధారణ భోజనాన్ని, మందపు దుస్తువులను ధరించేవాడిని. ముసల్మానుల యుద్ధ సంపదలో బానిసలు, ఒంటెలు, దుప్పట్లు ఉన్నాయి. కావున మీరు నేను మృతి చెందిన తరువాత వీటిని ఉమర్‌కు అప్పగించండి. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత నేను ఆ వస్తువులను హజ్రత్ ఉమర్ రజి వద్దకు పంపించాను. హజ్రత్ ఉమర్ రజి వాటిని చూసి ఏడ్చారు. వారి కన్నీలు నేలపై పడ్డాయి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు: అల్లాహ్ అబూబకర్ రజిను కరుణించు గాకా!, వారు తన తరువాత వచ్చే వారిని కష్టాలకు గురి చేశారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 271, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)

హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ రజి కొంత మంది అనుచరులను పిలిపించి బైతుల్ మాల్ కార్యాలయాన్ని పరిశీలించారు. అందులో హజ్రత్ ఉమర్ రజికు ఒక్క దిర్హం గాని, ఒక్క దీనార్ గాని లభించలేదు.

(తారీఖుల్ ఖులఫా, అల్లామా సుయూతి, పుట 64, దారుల్ కుతుబుల్ అరబి, బెహ్‌రూత్ 1999) ఏమి లేకుండెను. ఖాళిగా ఉన్నది. అన్నింటిని వారు రజి ముందే పంచిపెట్టారు.

న్యాయ వ్యవస్థను వారు రజి స్థాపించారు: హజ్రత్ అబూబకర్ రజి కాలంలో న్యాయ వ్యవస్థను ఒక క్రమబద్ధమైన రూపంలో ఏర్పాటు చేయకున్నను వారు రజి న్యాయ వ్యవస్థను హజ్రత్ ఉమర్ రజికు అప్పగించారు.

(సయ్యదినా సిద్దీఖే అక్బర్ అబూనసర్, అనువాదం పుట 699)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరవాత హజ్రత్ ఉమర్ రజి నేను మీ తరుపున న్యాయవ్యవస్థకు సంబంధించిన సేవను నిర్వహిస్తాను అని విన్నవించుకున్నారు. ఆపై హజ్రత్ ఉమర్ రజి ఒక సంవత్సరం వరకు ఎదురు చూశారు కాని ఏ ఇద్దరు వ్యక్తులు కూడ వారి వద్దకు ఎలాంటి సమస్యను పరిష్కరించమని రాలేకపోయారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 351, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

ఎలాంటి తగాదలు, జగడాలు జరిగేవి కావు. ఏ సమస్య ఎదురయ్యేది కాదు. వ్యాజ్యాల సంఖ్య చాలా తక్కువగా ఉండేవి. ఒకవేళ ఏ వ్యాజ్యామైన వచ్చినచో హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా దాని పరిష్కారం కోసం సమయాన్ని కేటాయించే వారు. స్వయముగా వారే పరిష్కరించేవారు. న్యాయ వ్యవస్థకు హజ్రత్ ఉమర్ రజి అధికారిగా ఉండేవారు. వారి రజికి సహాయం అందించుటకు ఈ క్రింది అనుచరులను నియమించడం జరిగింది. హజ్రత్ అలీ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి. (సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి, అబూన్నసర్ అనువాదం పుట 699-700)

హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ కాలంలో శాంతి భద్రతలు, న్యాయ బద్ధత, ధర్మ బద్ధత ఉండేవి. నెలలు గడిచిన కూడ ఏ ఇద్దరు వ్యక్తులు ఏ సమస్య కోసం వచ్చేవారు కాదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 137, అబూబకర్ సిద్దీఖ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

(ధర్మసందేహాల నివృత్తి కోసం ఏర్పాటు చేయబడిన) ఇఫ్తా వ్యవస్థను గూర్చి ఇలా పేర్కొనబడింది. క్రొత్త క్రొత్త తెగలు, జాతుల వారు , విభిన్న ప్రాంతాల వారు ఇస్లాంను స్వీకరిస్తున్నారు. కావున పరిస్థితుల దృష్ట్య ప్రజలలో పలు రకాల సందేహాలు కల్గుతాయని గుర్తించి హజ్రత్ అబూబకర్ రజి సాధారణ ముసల్మానుల సౌకర్యార్థం మరియు వారికి మార్గదర్శకం చేయడం కోసం ఈ ఇఫ్తా వ్యవస్థను స్థాపించారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజిలను ఫత్వాలు జారి చేయడం కోసం నియమించారు. ఎందుకనగా ఈ ప్రముఖులు ధార్మిక అధ్యాయణం మరియు విజ్ఞానం, విచక్షణల విషయంలో ఇతరుల కంటే ప్రాధాన్యతను కల్గియున్నారు. మరొక కథనములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి కూడ ఫత్వా జారి సభ్యులలో ఒకరని పేర్కొనబడింది. వీరు కాకుండా మరెవరికి కూడ ఫత్వా జారి చేయుటకు అధికారం లేకుండెను. (అష్రా, ముబష్షిరహ్, బషీర్ సాజిద్, పుట 182, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహౌర్ 2000) ( సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి, అబూ నస్సర్, అనువాదం పుట 700)

మరొక చరిత్ర కారుడు ఈ విధముగా లిఖించాడు. లిఖికి చెందిన వ్యవస్థను గూర్చి ఈ విధముగా పేర్కొన్నాడు. నేటి కాలపు నామరీత్య లిఖి కర్తను ప్రభుత్వ సెక్రటరిగా పిలువచ్చును. అనగా నోటీస్‌లను జారి చేయు కార్యదర్శి. సమావేశాల అంశాలను వినిపించు అధికారి. హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఇలాంటి కార్యదర్శిల వ్యవస్థ ప్రారంభించకున్నను ప్రభుత్వ ఉత్తర్వులను వ్రాయడం, ఒప్పందాలను వ్రాయడం, వాటిని పొందుపర్చడం మరియు ఇతర లిఖిత పూర్వక పనుల కోసం కూడ కొంత మందిని ప్రత్యేకముగా నియమించడం జరిగింది. ఈ పదివి కోసం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్కమ్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి కొనసాగుచున్నారు. కావున సిద్దీఖీ కాలంలో కూడ వీరే ఆ బాధ్యతలను నెరవేర్చారు. (అస్సద్దీఖ్ రజి ప్రొఫేసర్ అలీ ముహసిన్ సిద్దీఖీ, పుట 194, ఖుర్తాస్ , కరాచి 2002)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి లిపికి చెందిన శాఖను నిర్వహించేవారు కొన్ని సందర్భాలలో వారి రజితో పాటు ఇతర అనుచరులు ఉ దా॥ హజ్రత్ అలీ రజి గాని హజ్రత్ ఉస్మాన్ రజి గార్లు గాని ఈ బాధ్యతను చేపట్టేవారు. (అబూబకర్ సిద్దీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 162, ప్రచురణ దారు ఇబ్నే కసీర్ దిమిష్కస్ బెహ్‌రూత్ 2003)

మరల రక్షణ శాఖ: ఈ శాఖను ఈ గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఒక నిర్దిష్ట సైనిక పటాలము ఉండేది కాదు. జిహాద్ సమయంలో ప్రతి ముసల్మానుడు సైనికుడయ్యేవాడు. సైనిక పంపకాలు తెగల ప్రకారంగా జరిగేది. ప్రతి తెగకు వేరు వేరు నాయకులు ఉండేవారు. వారందరిపై ఒక ప్రధాననాయకుడి పదవి ఉండేది. ఈ పదవిని హజ్రత్ అబూబకర్ రజి ప్రారంభించారు.(సయ్యదినా సిద్దీఖ్‌అక్బర్ రజి, అబూన్నసర్ అనువాదం, పుట 701)

హజ్రత్ అబూబకర్ రజి ఆయుధాలను సమకూర్చడం కోసం అనేక మార్గాల ద్వార వచ్చే ఆధాయంలో ఒక భాగాన్ని సైనిక ఖర్చుల కోసం వేరుచేసి ఆ ఆధాయంతో ఆయుధాలను , గుర్రాలను, ఒంటెలను కొనుగోలు చేసేవారు. జిహాద్‌లో పాల్గొనే ఒంటెలు, గుర్రాల పెంపకం కోసం కంచెలను కొనుగోలు చేసి, వాటికోసం ప్రత్యేకించే వారు. (కమాండర్ సహాబ, అల్లామా ముహమ్మద్ షుఅయిబ్ చస్తి, పుట 87-88, ప్రచురణ ముంతాజ్ అకాడమి, ఉర్దూ బాజార్, లాహౌర్)

ఒక చరిత్ర కారుడు ఈ విధముగా వ్రాసాడు: హజ్రత్ అబూబకర్ రజి గారి సైనిక పాలన పరమైన వ్యవస్థ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలం కంటే ముందు ఆటవిక అరబ్ తెగలలో ఉన్న విధానాలకు దగ్గరలో ఉండేది. ఆ కాలంలో ప్రభుత్వం వద్ద ఒక ఖచ్చితమైన సైన్యం ఉండేది కాదు. ప్రతి వ్యక్తి తనను తాను యుద్ధం కోసం సమర్పించుకునేవాడు. యుద్ధ ప్రకటన వెలువడగానే తెగలకు చెందిన వారు తమ తమ ఆయుధాలను చేత పట్టుకొని వచ్చేవారు.

శత్రువుల వైపు కదం త్రొక్కేవారు. వంటసామాగ్రి మరియు ఆయుధాల కోసం తెగల వారు కేంద్రం వైపు చూసేవారు కాదు. స్వయముగా వారే ఆయా సామాగ్రిని ఏర్పాటు చేసుకునేవారు. ప్రభుత్వం వైపు నుండి వారికి ఎలాంటి జీతభత్యాలు ఉండేవి కావు. యుద్ధ సంపదనే తమ సేవకు హక్కుగా భావించేవారు. యుద్ధ మైదానంలో లభించిన సంపదలో 5 భాగాలలో నాలుగు భాగాలు వారి మధ్య పంచి పెట్టేవారు. 5 వ భాగంను ఖలీఫా సన్నిధికి ప్రధాన కేంద్రానికి పంపేవారు. ఆ సంపదను వారు బైతుల్ మాల్ కార్యాలయంలో జమా చేసేవారు. ఆ 5వ భాగపు సంపదతో పాలన పరమైన సాధారణ ఖర్చులు పూర్తి చేయబడేవి.

(అబూబకర్ సిద్దీఖ్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం పుట 456-457, ప్రచురణ ఇస్లామి కుతుబ్ ఖాన లాహొూర్)

యుద్ధాలలో సేనాధిపతులను, సేనాధిపతులపై సైన్యాధ్యాక్షులను నియమించే వారు, వారికి హజ్రత్ అబూబకర్ రజి యుద్ధానికి చెందిన మార్గదర్శకాలను పంపేవారు. ఈ ఆంశంను గూర్చి ఇలా లిఖించబడింది. అనగా హజ్రత్ అబూబకర్ రజి యుద్ధం కోసం వెళ్ళే సేనాధిపతులకు మరియు సైన్యాధ్యాక్షులకు మార్గదర్శకాలు ఇచ్చేవారు.

హజ్రత్ ఉసామా రజి సైన్యంను ఉద్దేశించి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇలా ప్రసంగించారు: నేను మీకు 10 విషయాలను తెలియజేస్తున్నాను.

మీరు మోసం చేయకూడదు. యుద్ధ సంపదలో నుండి దొంగతనం చేయకూడదు. వాగ్ధాన భంగం చేయకూడదు, శవాల రూపురేఖలను మార్చకూడదు. చిన్న పిల్లలను, వృద్ధులను, మహిళలను హతమార్చకూడదు, ఖర్జూర చెట్లను నరికి వేయకూడదు, కాల్చివేయకూడదు. పండ్లనిచ్చుచెట్లను నరికివేయకూడదు. ఆహార అవసరాలకు గాకుండా అనవసరంగా మేకలను, ఆవులను, ఒంటెలను కోయకూడదు. అవసరం ఉంటేనే కోసుకోండి లేనిచో వదిలి వేయండి. మీరు తమను తాము చర్చీలకు అంకితం చేసుకున్న కొందరు ప్రజలను చూస్తారు. మీరు వారిని వారి స్థితిలోనే వదిలివేయండి, వారిని ఏమి చేయకండి. అనేక రకాల వంటకాలను మీకు వడ్డించే ప్రజలనుకూడ మీరు కలుస్తారు. ఆయా వంటకాలను మీరు బిస్మిల్లా పఠించి భుజించండి. తల మధ్యలోని వెంట్రుకలను తొలిగించుకొని చుట్టూ వెంట్రుకలను పెంచుకునే కొందరు వ్యక్తులు కూడ మీకు ఎదురవుతారు. వారికి మీరు ఖడ్గాలతో బుద్ధి చెప్పండి. ఎందుకనగా వీరు ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొడుతారు. యుద్ధానికోసం ప్రజలను సిద్ధం చేస్తుంటారు. అల్లాహ్ పేరుతో ప్రయాణాన్ని మొదలు పెట్టండి. అల్లాహ్ తాలా మిమ్ములను అన్ని రకాల గాయాల నుండి, అన్ని రకాల జబ్బుల నుండి మరియు తావూన్ నుండి సురక్షితముగా కాపాడు గాకా!. (తారీఖే తిబ్రి, లి ఇబ్నే జఅఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రి, సంపుటి 2, పుట 246, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్‌రజిను సిరియాకు యుద్ధానికి పంపిస్తూ ఇలా సూచించారు: ఆ ప్రసంగంను గూర్చి నేను గత జుమా ప్రసంగంలో కూడ వినిపించాను. కొన్ని ముఖ్యమైన విషయాల సారంశంను మరల ప్రస్తావించుతాను. ఇవి చాల ముఖ్యమైన ఆంశాలు. గుర్తుంచుకోవలసినవి. ప్రతి పదవి దారుడు గుర్తుంచుకోవలసినవి.

వారు రజి ఇలా తెలిపారు: నేను నిన్ను పర్యవేక్షకుడిగా నియమించాను. తద్వారా నేను నిన్ను పరీక్షించాలని, నీ అనుభవాన్ని తెలుసుకోవాలని, నిన్ను బయటికి పంపించి నీకు శిక్షణను ఇవ్వాలని భావించాను. ఒకవేళ నీవు నీ బాధ్యతలను బాగుగా నెరవేర్చినచో నిన్ను మరల నీ పదవిపైనే నియమించుతాను. ఆపై నీకు ఇంకా పదోన్నతిని కల్పిస్తాను. ఒకవేళ నీవు నిర్లక్ష్యంను వహించినచో నేనునిన్ను తొలిగిస్తాను. ధైవభీతిని తప్పకుండా అలవర్చుకో. అతడు నీ బాహ్యమును చూసినట్లుగానే నీ అంతరాత్మను కూడ చూస్తుంటాడు. అందరికంటే ఎక్కువ అల్లాహ్ సేహ్నపు హక్కును చెల్లించువారే అల్లాహ్‌కు అత్యంత సన్నిహితులవుతారు. తమ ఆచరణల ద్వారా అందరి కంటే ఎక్కువ సాన్నిహిత్యంను పొందిన వారే అతని ప్రీతిని పొందుతారు. మరల ఇలా తెలిపారు: మూర్ఖత్వం, ఈర్ష్యలకు దూరంగా ఉండుము. అల్లాహ్‌కు ఈ అలవాట్లు ఏ మాత్రం నచ్చవు. మరల ఇలా తెలిపారు. నీ సైనికులతో మంచిగా వ్యవహరించుము, వారి శ్రేయస్సు కోసం పాటుపడుము. వారిని ఉద్దేశించి ప్రసగించినప్పుడు తక్కువగా ప్రసంగించుము. ఎందుకనగా అధిక ప్రసంగం చాలా విషయాలను మర్చిపోయేలా చేస్తుంది. నీవు నీ మనస్సును ప్రశాంతముగా ఉంచుకొనుము. అప్పుడే ప్రజలు నీకు మిత్రులవుతారు. నాయకులు మిత్రులుగా వ్యవహరించాలి. పదవి దారులు తమ స్థితిగతులను చక్కదిద్దుకోవాలి. ప్రజలు కూడ చక్కదిద్దబడుతారు. నమాజ్‌లను వాటి సమయంలో పూర్తి రూకూ మరియు సజ్దాలతో సల్పవలెను. నమాజ్‌లను తప్పకుండా సల్పవలెను.

మరల ఇలా తెలిపారు: శత్రువు రాయబారి మీ వద్దకు వచ్చినప్పుడు అతనికి మర్యాదను ఇవ్వుము. అతనిని గౌరవించుము, అతడు తక్కువ సమయం ఉండేలా చూసుకోండి. మీ వద్ద ఎక్కువ సమయం ఉండకూడదు. మీ సైన్యంలో నుండి త్వరగా పంపించండి. సైన్యంలో ఎక్కువ సమయం ఉండకుండా త్వరగా పంపించండి. తద్వారా మీ సైనిక రహస్యాలు శత్రువులకు తెలియవు. మీ పనులను గూర్చి వారికి తెలియకుండా జాగ్రత పడండి. చాలా సంక్షిప్తముగా మాట్లాడండి. మరల ఇలా తెలిపారు: మీ సైనికులు ఎవరు కూడ వారితో మాట్లాడకుండా చూసుకోండి. రాయబారులను ప్రతి ఒక్కరు కలువవద్దు. ఇష్టం వచ్చినచోటకు వెళ్ళకుండా కలువకుండా అడ్డుకోవాలి. ఎవరినైతే కలవడానికి వచ్చాడో, ఎవరితోనైతే మాట్లాడడానికి వచ్చాడో వారినే కలవాలి. ప్రజలలో చేరకూడదు. నీవు అతనితో మాట్లాడుచున్నప్పుడు మీ రహస్యాలు బయటపడకుండా చూసుకోవాలి. మీరు కూడ రాయబారులతో చాలా జాగ్రతగా మాట్లాడాలి. ఆ తరువాత సలహాలు సంప్రదింపులను గూర్చి ఇలా అన్నారు: నీవు ఎవరితోనైన ఏదైన సలహా తీసుకోవాలనుకున్నప్పుడు వారిని నిజాన్ని చెప్పాలి. అప్పుడే సరైన సలహాలు ఇస్తారు. పూర్తి విషయాలు తెల్పి సలహాలు తీసుకోవాలి. సలహాఇచ్చువారి వద్ద విషయాలను దాచకూడదు. లేనిచో నీ వల్లనే నీకు నష్టం వాటిల్లే ప్రమాధం ఉన్నది. రోజు వారి విషయాలను తెలుసుకోవడానికి ఏమిచేయాలి? అనే ఆంశంను గూర్చి ఇలా గలదు: పదవి దారులు, నాయకులు, సేనాధిపతులు సమాచారాన్ని సేకరించుటకు ఈ విధముగా నడుచుకోవాలి. రాత్రివేళ తమ మిత్రులను కలుసుకోవాలి. సాయంత్రం వేళ కొంత మందిని ఎంచుకొని వారి మధ్యలో కూర్చొని వారితో మాట్లాడినచో సమాచారం తెలుస్తుంది. సమాచారం లేకుండా అకస్మత్తుగా వారి వారి ప్రాంతాలను పర్యటించాలి. పర్యవేక్షణ కూడ తప్పనిసరి. రక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించువారి పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. శిక్షించుటలో తొందరపడకూడదు. అలా అని నేరస్తులను చూసి చూడనట్లుగా వదలకూడదు. ఈ రెండు విషయాలు చాలా ముఖ్యం. శిక్షించడంలో నిర్ణయం తీసుకోవడంలో తొందరపడకూడదు. అలా అన్ని పూర్తిగా ఏమి అనకుండా వదిలి వేయకూడదు. మీ సైన్యం విషయంలో అజాగ్రతగా ఉండకూడదు. వారిని అనుమానించి వారి పరువు తీయకూడదు. ఎప్పుడు ఎవరు ఏమి చేస్తున్నారు అని చూడడం, వారిని అనుమానించడం వలన వారిని కించపర్చినట్లు అవుతుంది. వారి గోప్యవిషయాలను ప్రజలకు తెలియకుండా జాగ్రత వహించాలి. నీకు తెలిసిన వారి గోప్యతలను ఇతరులకు చెప్పకూడదు. బాధ్యత రహిత వ్యక్తులతో స్నేహం చేయకూడదు. నిజాయితి మరియు విధేయత గలవారి సాన్నిహిత్యంలో ఉండాలి. పరికివాడివి కాకూడదు. ప్రజలు కూడ పిరికి వారు అవుతారు. యుద్ధ సంపదలో మోసం చేయకూడదు. ఇట్టి చర్య పేదవాన్ని చేస్తుంది. విజయాన్ని, సఫలీకృతను అడ్డుకుంటుంది. (అల్ కామిల్ ఫిత్తారీఖు సంపుటి 2, పుట 253-254, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

నేను చాలా క్రొత్త విషయాలను ప్రస్తావించాను. నేను ముందుగా తెల్పినట్లుగా వీటిలో కొన్ని విషయాలను సేనాధిపతులే గాకుండా పదివి దారులు కూడ పాటించవలెను. వీటిని అనుసరించినప్పుడే వారి పనులలో శుభము, లాభదాయకం కల్గుతాయి. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ విషయాలు మన పదవి దారులకు గుర్తుండాలని వీటిని మరల ప్రస్తావించాను.

ఇస్లామీయ సామ్రాజ్యపును అనేక రాష్ట్రాలలో విభజించడం జరిగింది. ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఇస్లామీయ దేశాన్ని అనేక రాష్ట్రాలలో విభజించారు. ఆయా రాష్ట్రాలకు వారు రజి అమీర్‌లను, గవర్నర్‌లను కూడ నియమించారు. మదీనా ఆయా రాష్ట్రాలకు రాజధాని. ఈ రాజధానిలో హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఉండేవారు.

(సారంశం. అబూబకర్ సిద్దీఖ్ రజి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 176,180,181, ప్రచురణ దారుల్ ఇబ్నే కసీర్ దిమిష్కస్ బెహ్‌రూత్ 2003)


**<u>నూరుల్ ఇస్లాం శాఖ:</u>**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

సేకరులను నియమించు ప్రక్రియను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హ్రజత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంను అనుసరిస్తూనే సేకరులను నియమించేవారు. ఇందుకోసం వారు ఏ జాతి వారిపైనైన గవర్నర్‌గా నియమించే ముందు ఆ జాతి ప్రజలలో అందరి కంటే ఉత్తముడు, సంస్కార వంతుడిని ఎన్నుకొని గవర్నర్‌గా నియమించేవారు.

తాయిఫ్ మరియు ఇతర కొన్ని తెగల వారిపై గవర్నర్‌ను నియమించారు. వారు ఎవరినైన గవర్నర్‌గా నియమించే ముందు ఆ ప్రాంతంలో వారు గవర్నర్ అనే ప్రకటన చేయించేవారు. అనేక సందర్భాలలో ఆ ప్రాంతం వరకు చేరుకోవడానికి తగిన దారులను కూడ వారే తెలియజేసేవారు. ఈ క్రమంలో ఆ గవర్నర్ ఏయే ఏయే ప్రాంతాల మీదుగా ప్రయాణించాలి అనే విషయాన్ని కూడ వారే సూచించేవారు. ప్రత్యేకించి ఈ నియమకాలను విజయం సాధించని ప్రాంతాలు మరియు ఇస్లామీయ ఖిలాఫత్ ఆధీనంలో లేని ప్రాంతాలపై నియమించేవారు. సిరియా, ఇరాక్ మరియు ధర్మభ్రష్టులతో జరిగిన యుద్ధాలలో ఈ విషయం ప్రత్యేకంగా కనిపిస్తుంది. కొన్ని సందర్భాలలో వారు కొన్ని రాష్ట్రాలను ఇతర రాష్ట్రాలలో కలిపేవారు. ధర్మభ్రష్టులతో యుద్ధం జరిగిన తరువాత ఇలాంటివి అమలు పర్చడం జరిగింది. ఈ క్రమంలోనే హ్రజత్ జియాద్ బిన్ లుబైద్ రజి హజర్ మౌత్‌కు గవర్నర్‌గా ఉండగా, వారి రాష్ట్రంలోనే కిందా రాష్ట్రాన్ని కలపడం జరిగింది. అలా వారు హజర్ మౌత్ మరియు కిందా ఇరు రాష్ట్రాలకు గవర్నర్‌గా కొనసాగారు. (అబూబకర్ సిద్దీఖ్‌రజి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 179, ప్రచురణ దార్ ఇబ్నే కసీర్ దిమిష్కస్ బెహ్‌రూత్ 2003)

హ్రజత్ అబూబకర్ రజి కాలంలో పర్యవేక్షకులను నియమించడం కోసం ఆరంభకాలపు ముసల్మానులను మరియు ప్రత్యేకించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నేరుగా బోధనలు నేర్చుకున్న వారికి ప్రాధాన్యతనిచ్చి ఎన్నుకునేవారు. మొదటి ప్రాధాన్యత ఇది. ఈ క్రమంలో వారి రజి ఈ ప్రామాణికంను పాటించేవారు. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరినైన ఏ పనికోసమైన నియమించినచో వారు రజి వారిని మార్చేవారు కాదు. ఉదా॥ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉసామా రజిను సైన్యాధ్యక్షుడిగా నియమించారు. కాని తరువాత కొందరు అనుచరులు కొన్ని కారణాల వలన మరొక ప్రముఖ అనుచరుడిని సైన్యాధ్యక్షుడిగా నియమించమని తమ అభిప్రాయాన్ని వ్యక్తపర్చినా కూడ వారు రజి హ్రజత్ ఉసామా రజినే సైన్యాధ్యక్షుడిగా కొనసాగించారు. అదే విధముగా వారు రజి ఏ వ్యక్తి ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎక్కువ సాన్నిహిత్యంను పొందారు అని కూడ చూసేవారు. ఈ కారణం చేతనే వారు రజి ఎక్కువలో ఎక్కువగా మక్కా విజయానికి ముందు ఇస్లాంను స్వీకరించిన వారికే అధిక బాధ్యతలను అప్పగించేవారు. ఈ క్రమంలో వారు రజి ఎన్నడు కూడ తమ తెగవారికి గాని, తమ బంధువు మిత్రులకు గాని ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఇంతటి ఖచ్చితమైన విధానం మరియు ఉన్నత ప్రామాణికం వలనే వారు రజి నియమించిన అధికారులు, పర్యవేక్షకులు ఎల్లప్పుడు తమ శక్తి సామార్యములన్నింటిని ఇస్లాం మరియు ముసల్మానుల శ్రేయస్సుకోసం ఉపయోగించారు. (సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి, అబూన్నసర్ అనువాదం పుట 693)

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజి పర్యవేక్షకుల నియామక విషయంలో ఆయా ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని కూడ గౌరవించేవారు. హ్రజత్ అలా బిన్ హ్రజమి రజి దైవ ప్రవక్త కాలంలో బెహ్‌రైన్‌కు గవర్నర్‌గా కొనసాగారు. కాని తరువాత ఏదో కారణం వలన వారిని అక్కడి నుండి మరొక ప్రాంతానికి పంపించారు. హ్రజత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో బెహ్‌రైన్ ప్రజలు హ్రజత్ ఆలా రజిను తమ ప్రాంతానికి పంపించమని హ్రజత్ అబూబకర్ రజితో విన్నవించుకోగా హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ ఆలా బిన్ హ్రజమీ రజిను మరల బెహరైన్ గవర్నర్‌గా నియమిస్తూ వారిని అక్కడికి పంపారు. (ఫుతూహుల్ బల్దాన్ లి బలాజరి, పుట 131, అనువాదం ప్రచురణ నఫీస్ అకాడమి కరాచి)

పర్యవేక్షకులకు కూడ వారు రజి మార్గదర్శకాలు చేసేవారు. ఈ ఆంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడియున్నది. హ్రజత్ అబూబకర్ రజి పర్యవేక్షకులను నియమించు సందర్భములో స్వయముగా మార్గదర్శకాలు చేసేవారు. ఈ క్రమంలోనే తిబ్రిలో ఈ విధముగా గలదు. అమర్ బిన్ ఆస్ రజి మరియు వలీద్ బిన్ ఉఖ్బా రజిలకు ఇలా మార్గదర్శకాలు చేశారు: ఏకాంతంలో మరియు ప్రజల మధ్యలో ఎల్లప్పుడు అల్లాహ్‌కు భయపడుము. అల్లాహ్ కు భయపడు వారికొరకు అతడు సులువైన మార్గాలను తెరుస్తాడు. వారి ఊహకందని చోట్ల నుండి వారికి సంపదను సమకూర్చుతాడు. అల్లాహ్‌కు భయపడువారి పాపములను అతడు క్షమిస్తాడు. అనగా అల్లాహ్ వారి పాపములను క్షమిస్తాడు. వారికి అధిక ప్రతిఫలములను అందిస్తాడు. దేవుని దాసులు ఒకరు మరొకరికి చేసుకునే హితబోధనలన్నింటి కంటే ధార్మికతను అవలంభించుటయే చాలా ఉత్తమం. మీరు దేవుని మార్గాలలో ఒక మార్గంను అనుసరించుము. కావున మీ ధర్మపటిష్టతకు, మీ ప్రభుత్వ రక్షణకు కారణమైన విధులలో నిర్లక్ష్యం వహించడమనగా మీరు క్షమించలేని పాపం చేసినట్లు. కావున మీవైపు నుండి ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వహించకూడదు.

(తారీఖేతిబ్రి, సంపుటి 2, పుట 332, దారుల్ కుతుబుల్ బెహ్‌రూత్)

హ్రజత్ ముస్తొరిద్ బిన్ షిదాద్ రజిఇలా ఉల్లేఖించారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. మా పర్యవేక్షకుడిగా ఉండే వ్యక్తి ఒకే వివాహం చేసుకోవాలి. ఒకవేళ వారి వద్ద సేవకుడు లేనిచో ఒక సేవకుడిని పెట్టుకోవాలి. ఒకవేళ ఆ పర్యవేక్షకుడికి ఉండడానికి ఇళ్ళు లేనిచో ఒక ఇళ్ళును ఉంచుకోవచ్చును. ముస్తొరిద్ మరల ఇలా తెలిపారు: హ్రజత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయినా పై వస్తువులను గాకుండా మరేవైన తమ ఆధీనంలో ఉంచుకున్నచో అతడు మోసకారి లేదా దొంగగా భావించబడును.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ ఖురూజ్ వల్ అమార వల్‌ఫీ, బాబ్ ఫి అర్‌జాఖుల్ అమ్మాల్, హదీస్ 2945)

పర్యవేక్షకులను ఏవిధముగా పరిక్షించేవారు? అనే ఆంశంను చూసినచో హ్రజత్ అబూబకర్ రజి పర్యవేక్షకులు, పాలకుల ఒక్కొక్క వ్యవహారమును పరిశీలన చేసేవారు. వీరు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాన్నిహిత్యంలో ఉంటూ అనుగ్రహాన్ని పొందారు కావున హ్రజత్ ఉమర్ రజికు భిన్నముగా హ్రజత్ అబూబకర్ రజి వారి నుండి ఏమైన చిన్న చిన్న తప్పులు జరిగినా కూడ క్షమించి వేసేవారు. వారు ఏమి చేస్తున్నారు? అని తెలుసుకునేవారు. కాని చిన్న చిన్న తప్పులను క్షమించేవారు కూడ. తారీఖే తిబ్రిలో ఈ విధముగా గలదు. హ్రజత్ అబూబకర్ రజి తమ పర్యవేక్షకులను, ప్రజలను బంధించేవారు కాదు. కాని ఎవరైన క్షమించరాని తప్పు చేసినచో వారు పదవి రీత్య ఎంత గొప్ప అధికారి అయినా కూడ తప్పకుండా మందలించేవారు. హ్రజత్ ముహాజిర్ బిన్ ఉమయ్య రజి ముసల్మానులను దూషించునట్టి ఒక మహిళ దంతాలను తొలిగించారనే విషయం తెలిసిన వెంటనే హ్రజత్ ముహాజిర్ రజిను మందలిస్తూ లేఖ వ్రాసారు. చివరికి హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నుండి కూడ ఏదైన పొరపాటు జరిగినచో వారిని కూడ మందలించ కుండా వదిలి పెట్టేవారు కాదు. (సయ్యదినా సిద్దీఖ్ అక్బర్, అబూ నస్సర్ అనువాదం పుట 695)

అమీర్‌లు, గవర్నర్‌ల బాధ్యతలను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హ్రజత్ అబూబకర్ రజి అనేక ప్రాంతాలలో, నగరాలలో మరియు పల్లెలలో అమీర్‌లను, గవర్నర్‌లను నియమించేవారు. ఆపై వారికి రకరకాల బాధ్యతలను , విధులను అప్పజెప్పేవారు. అమీర్‌లకు మరియు ఉపఅమీర్‌లకు ఆర్థిక బాధ్యతలను అప్పగించేవారు. వారు తమ తమ ప్రాంతాలలో నివసించే సంపన్నుల నుండి జకాత్ వసూలు చేసి పేదవారికి పంచిపెట్టేవారు. ముస్లిమేతరుల నుండి జిజియాను వసూలు చేసి బైతుల్ మాల్‌కు పంపించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి వారికి ఈ బాధ్యతలను, విధులను అప్పగించడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జరిగిన ఒప్పందాలను మరల తిరిగి రాసుకోవడం జరిగింది. నజ్రాన్ పర్యవేక్షకుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు నజ్రాన్ ప్రజల మధ్య చేసుకోబడిన ఒప్పందాన్ని మరల

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| | |
|---|---|
| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

లిఖింపజేశారు. అందుకు కారణం నజ్రాన్‌కు చెందిన క్రైస్తవ ప్రజలు మరల ఒప్పందం చేసుకోవాలని కోరినారు. అమీర్‌లు ప్రజలకు ధార్మిక విద్యను నేర్పించడంతో పాటు, ఇస్లాం యొక్క ప్రచారం చేసేవారు. ఇస్లాం సందేశాన్ని వ్యాపింపజేయుటకు పూర్తి స్థాయిలోకృషి చేసేవారు. వారిలో అధికులు మస్జిద్‌లలో ప్రజలను గుడ్రముగా కూర్చొబెట్టి ప్రజలకు ఖుర్‌ఆన్ మరియు ఇస్లామీయ ఆదేశాలను, వ్యవహార విధానాలను నేర్పించేవారు. వారు అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయం ప్రకారంగా నడుచుకునేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) ఖలీఫా హజ్రత్ అబూబకర్ రజి గార్ల దృష్టిలో చాలా ప్రధానమైన బాధ్యతగా పరిగణించబడేది. అందుకే హజ్రత్ అబూబకర్ రజి గారి అమీర్‌లు మరియు గవర్నర్‌లు ఈ భాధ్యతలను చాలా గొప్పగా నెరవేర్చినారు. చాలా మంచిగా నెరవేర్చినారు. ఎంతగా అనగా ఒక చరిత్ర కారుడు హజ్రత్ అబూబకర్ రజి హాజర్ మౌత్‌లో నియమించిన అమీర్ జియాద్ బిన్ లుబైద్ ను గూర్చి ఈ విధముగా వ్రాసారు: ఉదయం కాగానే జియాద్ రజి తాను అమీర్‌గా నియమించబడడానికి ముందు ప్రజలకు ఖుర్‌ఆన్ నేర్పించినట్లుగా ప్రజలకు ఖుర్‌ఆన్ నేర్పించుటకు బయలుదేరేవారు. ఆ విధముగా శిక్షణ తరగతులను నిర్వహిస్తూ ఆ అమీర్‌లు తమ తమ ప్రాంతాలలో ఇస్లాం ధర్మంను వ్యాపింపజేయుటలో చాలా కీలకమైన పాత్రను పోషించారు.

జయించిన ప్రాంతాలలో, ధర్మభ్రష్టత్వపు ప్రాంతాలలో, తిరుగుబాటు ప్రాంతాలలో ఈ బోధనల వలనే ఇస్లాం పటిష్టముగా నిలిచింది. ఇలాంటి ప్రాంతాలలో, నూతనంగా ఇస్లాంను స్వీకరించి ముసల్మానులైన వారికి ధార్మిక విద్య పట్ల ఎలాంటి అవగాహన లేకుండెను. కావున ఇలాంటి ప్రాంతాలలో ఈ శిక్షణ తరగతులు చాలా గొప్ప ప్రతిఫలములనిచ్చాయి. అదే విధముగా ఇస్లాం ధర్మం పటిష్టముగా స్థాపించబడిన కేంద్రాలలో కూడ అనగా పవిత్రమైనమక్కా, తాయిఫ్, మరియు మదీనాలలో కూడ ఈ విద్యను నేర్పించుటకు ముఅల్లిములు నియమించబడేవారు. వారు ప్రజలకు విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పించేవారు. ఇవన్నియు వారి ఖలీఫా గారి ఆదేశంతో గాని లేక వారి అమీర్‌ల ఆదేశాలతో గాని నిర్వహించేవారు. లేదా ఖలీఫాగారు ఇందుకోసం ప్రత్యేకంగా నియమించిన వ్యక్తులు ఈ బాధ్యతలను నిర్వహించేవారు. ఆ ప్రాంత అమీర్‌లు లేదా గవర్నర్‌లు తమ తమ రాష్ట్రాల వ్యవస్థ పరమైన అంశాలను స్వయముగా పర్యవేక్షించేవారు. ఒకవేళ వారు ఏ పనిమీద ఎక్కడికైన వెళ్ళవలసి వచ్చినచో వారు తమ ఉప అధికారిని నియమించి వెళ్ళేవారు. తద్వారా వారు తిరిగి వచ్చేవరకు ఆయా బాధ్యతలను వారు నిర్వహించేవారు. అందుకు ఉదాహరణ కూడ గలదు. హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్య గారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కిందా ప్రాంతానికి గవర్నర్‌గా నియమించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం తరువాత హజ్రత్ అబూబకర్ రజి గారు కూడ వారిని ఆ పదవిపైనే కొనసాగించారు. ముహాజిర్ రజి అనారోగ్యము కారణంగా వెంటనే యమన్‌కు వెళ్ళలేక మదీనాలో ఉండిపోయారు. కావున వారికి స్వస్థత చేకూరేవరకు మరియు వారు యమన్‌కు చేరుకునే వరకు ఆయా బాధ్యతలను నెరవేర్చుటకు వారికి బదులుగా జియాద్ బిన్ లుబైద్ రజిను పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ అందుకు అనుమతించారు. అదే విధముగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఇరాక్‌కు గవర్నర్‌గా కొనసాగుతున్న కాలంలో వారు తిరిగి వచ్చేవరకు హీర ప్రాంతానికి తమ ఉప గవర్నర్‌ను నియమించారు. (హజ్రత్ అబూబకర్‌రజి గారి జీవితపు సువర్ణ సంఘటనలు, అబ్దుల్ మాలిక్ మాజిద్ , పుట 188-189, మక్తబ, దారుల్ ఇస్లామ్ అర్రియాజ్)

ఈ ప్రస్తావన కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించుతాను.

సమాప్తం

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(1వ పేజీ తరువాత చదువుము)

**సుమ్మ ఇన్న రబ్బక లిల్లజీన అమిలూ స్సూఇ బిజహాలతిన్** మూర్ఖత్వం విజ్ఞానానికి వ్యతిరేక పదం. దాని అర్థం అవగాహణ రహితం. నిఘంటువులో **అల్ జహాలతు జిద్దుల్ ఇల్మి** అని లిఖించబడింది. అదే విధముగా మరల **అల్ జహాలతు జిద్దుల్ ఇల్మి వల్ మఅరిఫతి** అనగా మూర్ఖత్వం విజ్ఞానానికి వ్యతిరేకపదం. మూర్ఖత్వం యొక్క అర్థం విజ్ఞానం లేకపోవడం మరియు అవగాహన లేకపోవడం. ఇక్కడ విజ్ఞానం లేకపోవడమనే అర్థం సరియైనది కాదు. ఎందుకనగా ఎవరికైతే తెలియదో వారిని శిక్షించడం జరుగదు. ఇక్కడ అవగాహన లేకపోవడమే సరైన అర్థం. అనగా ఆదేశాలను గూర్చి వారికి తెలుసు కాని ధర్మనిష్ఠాపరత తక్కువగా ఉండడం వలన ఆ వ్యక్తి సమయానికి తన మనస్సును తాను అదుపుచేసుకోలేక పోయాడు. కావున ఇలాంటి వ్యక్తియే శిక్షకు అర్హుడగును. ఎందుకనగా విజ్ఞానం పొందిన తరువాత (ఆచరణయోగ్యమైన) వివేకాన్ని పొందడానికి ప్రయత్నించకపోవడం కూడ ఉద్దేశ పూర్వకమైన తప్పుగానే భావించడం జరుగుతుంది.

నిజానికి అవగాహనయే మానవున్ని పాపాల నుండి కాపాడుతుంది. కావున ఎవరైతే కేవలం విద్యను అభ్యసించడానికే పరిమితమైపోతారో చివరికి వారు పాపాలలో చిక్కుకుంటారు. అందుకే మానవుడు అవగాహన మరియు దైవభీతిలో ప్రగతిని సాధించుటకు ఎల్లవేళల కృషి చేస్తూ ఉండాలి.

గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, మూర్ఖత్వం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి శాశ్వితమైన మూర్ఖత్వం. దీనికి గురైనవారు విచక్షణ జ్ఞానాన్ని పూర్తిగా కోల్పోతుంటారు, పాపపు జీవితంలోనే వారు అన్ని సు:ఖాలను అనుభవి స్తుంటారు. రెండవది తాత్కాలికమైన మూర్ఖత్వం. గొప్ప గొప్ప మేధావులు కూడ దీనికి గురైపోతుంటారు. ఎందుకనగా కొన్ని సార్లు వారి వారి విచక్షణ జ్ఞానపు స్థాయి తగ్గిపోతూ ఉంటుంది. అప్పుడు వారు అహంభావానికి గురైపోతారు. ఈ అంశంనే హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. **లా యజ్నీ జ్జానీ హీన యజ్నీ వ హువ మోమినున్ ఫ యఖ్రుజు మిన్‌హుల్ ఈమాన ఫయసీరు అలా రఅసిహీ కా జ్జుల్లతి** అనగా ఒక వ్యభిచారుడు వ్యభిచారం చేస్తున్నప్పుడు అతని మనస్సు విశ్వాస స్థితిలో ఉండదు. అతని విశ్వాసం అతని మనస్సు నుండి బయటికి వచ్చి అతని తలపై గొడుగు వలే తిరుగుతూ ఉంటుంది.

(తిర్మిజి అబువాబుల్ ఈమాన్)

**వ అస్‌లహూ:** మిమ్ములను మీరు సంస్కరించుకోండి. లేదా ఇతరులను సంస్కరించండి. ఇక్కడ ఈ రెండు అర్థాలు వచ్చును. ఇక్కడ తెల్పబడిన అంశమేమనగా, పాపం చేసిన తరువాత మానవుడు మనస్సులో ప్రాయశ్చిత్తం ఒక్కటే చేసుకోకుండా ఏయే ఏయే కారకాల వలన ఆ పాపాలకు పాల్పడడం జరిగిందో ఆయా కారకాలను కూడ దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఫలితముగా భవిష్యత్తులో అలాంటి పాపాలు మరల చోటు చేసుకోవు. అదే విధముగా " ఇతరులను సంస్కరించండి" అనే పదం ద్వారా వారు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా వారు ఇతరులను సంస్కరించుటకు ప్రయత్నించాలని, తద్వారా వారు ఒకరిని సన్మార్గం వైపు తీసుక వచ్చినందుకు వారు ప్రతిఫలమును పొందువారిలో పరిగణించబడుతారని, పైగా వారి పాపాల వలన తగ్గిన వారి సత్కార్యముల సంఖ్య కూడ వారి పక్షంలో పూరించ బడుతుందని తెల్పడం జరిగింది.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 267, ప్రచురణ ఖాదియాన్ 2010)**

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా ఉల్లేఖించారు: ముఆవియా తల్లి గారైన హిందా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో "అబూ సుఫ్యాన్ చాలా పిసినారి. కావున అతనికి తెలియకుండా నేను అతని ధనమును తీసుకున్నచో నాకు పాపం అంటుకుంటుదా?" అని అడిగారు. అందుకు హుజూర్ (స) 'నీవు నీకు మరియు నీ కుమారుడికి చాలునంత నగదును తీసుకోవచ్చును" అని తెలిపారు.


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

# జుమా ప్రసంగము

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా అన్హును ఉద్దేశించి ఇలా అన్నారు. ఒకవేళ మీలో ఎవరైనా ఈ భూతలం మీద నడిచే మృత శరీరాన్ని చూడాలనుకున్నచో వారు అబూబకర్ రజిను  చూడవచ్చును. అబూబకర్ రజికు ఈ స్థానం వారి బాహ్య సత్కార్యముల వలన గాకుండా వారి అంతరాత్మలో ఉన్నటువంటి సత్కార్యపు సంకల్పం వలన లభించింది.
(హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) )

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ హసన్ రజిను ఎత్తుకొని, వారితో నా తల్లిదండ్రులు నీ కోసం అర్పితం కాను. నీవు ప్రవక్త రూపురేఖలతో, ఆకారంతో జన్మించావు. నీలో అలీ రజి రూపురేఖలు, ఆకృతి కనిపించడం లేదు అని అంటూ ఉండగా, ఆ మాట విని హజ్రత్ అలీ రజి నవ్వుచుండగా నేను చూశాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖలీఫా రాషిద్ హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి విశిష్టతలు, సుగుణాల ప్రస్తావన.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 సెప్టెంబర్  2022, (16 తబూక్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి కాలంలో చేపట్టిన కార్యక్రమాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో సామంత ప్రజల హక్కులను గూర్చి వివరించుతాను. సామంత ప్రజలు అనగా ఇస్లామీయ ప్రభుత్వానికి కట్టుబడి ఉంటూ తమ తమ మతానుసారం జీవించేవారు. కావున ఇస్లామీయ ప్రభుత్వానిదే వీరిని కాపాడు బాధ్యత. ముసల్మానుల వలే ఈ ప్రజలు సైన్యంలో చేరుటకు అర్హులు కారు. వీరికి జకాత్ విధానం వర్తించదు. అందుకే వీరి ప్రాణాలను, ధనాన్ని ఇతర మానవ హక్కులను కాపాడడం కోసం వీరి నుండి అతి సామాన్యమైన పన్నును వసూలు చేసేవారు. ఆ పన్నునే అరబి బాషలో జిజియా అని అంటారు. ఈ పన్ను ఒక్కొక్క వ్యక్తికి సంవత్సరం మొత్తం  మీద కేవలం నాలుగు దిర్హములు మాత్రమే. ఈ పన్నును యువకుడై, ఆరోగ్యవంతుడై, ఆధాయ మార్గము ఉన్న వ్యక్తి నుండి మాత్రమే వసూలు చేయడం జరుగుతుంది. వృద్ధులు, అంగవైకల్యం గలవారు, నిరాశ్రయులు, అనాథలు, పిల్లల నుండి వసూలు చేయబడదు. పైగా అంగవైకల్యం గలవారికి, పేదలకు చేయుతనివ్వడానికి ఇస్లామీయ బైతుల్ మాల్ నుండి పించనులు కూడ ఇచ్చేవారు. ఇరాక్ మరియు సిరియా రాజ్యాలలో ముసల్మానులకు విజయాలు చేకూరుతున్న సమయంలో అనేక తెగలవారు, ఇతర అన్యజాతుల ప్రజలు జిజియా చెల్లించి ఇస్లామీయ ప్రభుత్వ ప్రజానికంగా జీవించేవారు. వారితో చేసుకున్న ఒప్పందాలలో ఈ షరతులను కూడ  అనగా చర్చీలను, ప్రార్థన మంధిరాలను కూల్చివేయమని, అత్యవసర సమయంలో శత్రువుల దాడుల నుండి కాపాడుకొనుటకై కోటలో తల దాచుకునేందుకు అనువైన కోటలను ఎట్టి పరిస్థితులలో కూల్చివేయమని, వాయిధ్యాలు ప్రోగించకుండా అడ్డుకోమని, పండుగల సమయంలో సిలువ ప్రదర్శనను అడ్డుకోమని కూడ అంగీకరించారు. (అస్రా ముబష్షిర బషీర్ సాజిద్ పుట 183, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహోర్ 2000) అనగా వారు సిలువను ఎత్తుకొని ప్రదర్శనలు, ర్యాలి చేసుకోవచ్చును.

హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో హీరా ప్రాంతీయులతో హజ్రత్ ఖాలిద్‌బిన్ వలీద్ రజి సంధితో కూడిన ఒప్పందాన్ని చేసుకున్నారు. అట్టి ఒప్పందంలో ఇతర ఆంశాలతో పాటు ఒకవేళ ఏ పని చేసుకొని వృధ్ధులు ఎవరైన ఉన్నా, ఏదేని శాశ్వత జబ్బుకు గురైన లేక ఏదేని ఇబ్బందులలో చిక్కుకున్న లేక గతంలో ధనవంతుడై నష్టాల వలన సంపదను కోల్పోయి పేదవాడిగా మారిన, తమ తమ మతాల వారి సహాయంను పుచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వారందరి నుండి జిజియాను సేకరించబడదు అనగా వారి జిజియాను రద్దు చేయబడుతుంది. పైగా వారందరు ఇస్లామీయ ప్రభుత్వ రాజధానులలో ఉన్నా, నగరాలలో ఉన్న, లేక ఇస్లామీయ ప్రజానికంగా కొనసాగినా కూడ అలాంటి వారి కుటుంబ సభ్యుల రోజు వారి ఖర్చులు కూడ ముసల్మానుల బైతుల్ మాల్ నుండి చెల్లించబడును. ఒకవేళ అలాంటి ప్రజలు ఇస్లామీయ రాజధానులను, నగరాలను వీడినచో, ఇతర ఇస్లామేతర రాజ్యాలకు వలస వెళ్ళినచో వారి కుటుంబ సభ్యుల పోషణ బాధ్యతలు ముసల్మానులపై ఉండవు  అనే ఒప్పందం కూడ చేసుకున్నారు.

(కితాబుల్ ఖరాజ్ లి అబూ యూసూఫ్ ఫసల్ ఫిల్ కనాయిస్ వ బయిఊ పుట 148, ప్రచురణ అల్ మక్తబ అత్తౌఫీఖయ 2013)

మరొక కథనము ప్రకారం ఈ విధముగా గలదు.  హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హీర ప్రజలతో  నిస్సహాయులు, అంగవైకల్యులు, పూజారుల నుండి జిజియా వసూలు చేయబడదు అని ఒప్పందం చేసుకున్నారు. (అబూబకర్ సిద్ధీఖ్ రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం పుట 318, ప్రచురణ  ఇస్లామీయ కుతుబ్ ఖాన లాహోర్)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కాలంలో ఖుర్‌ఆన్ కరీంను జమా చేయడం వంటి ఒక గొప్ప పని కూడ జరిగింది. ఖుర్‌ఆన్ కరీంను జమా చేయడం అనేది హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి కాలంలో జరిగిన అత్యంత గొప్ప మరియు అసాధారణమై పనిగా చెప్పుకోవచ్చును. ఈ ప్రక్రియా ముసైల్మా కజ్జాబ్‌తో జరిగిన యమామ యుద్ధంతో ముడిపడి యున్నది. యమామ యుద్ధం యుద్ధంలో 1200ల మంది ముసల్మానులు అమరులైనారు. వారిలో ప్రముఖ అనుచరులు, ఖుర్‌ఆన్ కంఠస్తులు కూడ అధిక సంఖ్యలో గలరు. ఒక కథనం ప్రకారం 700ల మంది ఖుర్‌ఆన్ కంఠస్తులు అమరులైనట్లు పేర్కొనడం జరిగింది.

(హజ్రత్ అబూబకర్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం అంజుం షహబాజ్ సుల్తాన్, పుట 393, బుక్ కార్నర్ జీహలం పాకిస్తాన్) (ఖుర్‌ఆన్ కైసే జమా హువా? మౌలాన ముహమ్మద్ అహ్మద్ మిస్బాహి పుట 58, మక్తబ ఆలా హజ్రత్ లాహోర్)

ఈ పరిస్థితుల దృష్ట్యా ఖుర్‌ఆన్ కరీంను  ఒకచోట జమా చేయాలనే ఆలోచనను అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్ రజికు కల్పించాడు. వారు రజి హజ్రత్ అబూబకర్ రజితో ఈ ఆంశంను గూర్చి చర్చించారు. ఈ చర్చను గూర్చిన వివరాలు సహి బుఖారిలో ఈ విధముగా పేర్కొనబడ్డాయి. ఉబైద్ బిన్ సబ్బాఖ్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి ఇలా తెలిపారు. యమామ ప్రజలతో యుద్ధం జరిగిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి నన్ను పిలిపించారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కూడ వారి రజి వద్దనే కూర్చొని ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి నాతో ఇలా అన్నారు. ఉమర్ రజి నా వద్దకు వచ్చి, యమామ యుద్ధంలో చాలా మంది హాఫిజ్‌లు (ఖుర్‌ఆన్ కంఠస్తులు) అమరులైనారు. అదే విధముగా వివిధ యుద్ధాలలో అనేక మంది ఖుర్‌ఆన్ కంఠస్తులు, ఖారీలు కూడ అమరులైనారు. కావున ఇలాగే ఉన్నచో ఖుర్‌ఆన్ కరీం యొక్క  చాలా భాగాలు వృధా అయ్యే ప్రమాదం ఉన్నది అని అంటున్నాడు. పైగా  ఖుర్‌ఆన్ కరీం భాగాలను జమా చేయుటకు మీరు రజి ఆదేశాలు ఇవ్వండి అని తన అభిప్రాయాన్ని హజ్రత్ ఉమర్ రజి తెలుపుచున్నాడు.

హజ్రత్ అబూబకర్‌రజి హజ్రత్ జైద్ రజితో మరల ఇలా అన్నారు. అందుకు నేను హజ్రత్ ఉమర్ రజితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేయని పనిని నీవు ఎలా చేయగలవు? అని అడిగాను. అప్పుడు ఉమర్ రజి దేవుని ప్రమాణం! ఈ పనిలో మంచియే ఉన్నది అని అన్నాడు. ఈ మాటను పదే పదే నాతో అన్నాడు. అందుకే అల్లాహ్ తాలా కూడ నా మనస్సులో ఈ విషయాన్ని గూర్చిన ఆలోచనను కల్పించాడు. ఫలితముగా ఉమర్ వలే నాలో ఈ అభిప్రాయమే కల్గింది. హజ్రత్ జైద్ రజి ఇలా అన్నారు. హజ్రత్ అబూబకర్ రజి నాతో " ఓ జైద్! నిశ్చయముగా నీవు ఒక యువకుడివి. మేథావివి. మేము నిన్ను లోప రహితుడిగా, ఆరోపణలులేని పవిత్రమైన మానవుడిగా భావిస్తున్నాము. నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణులను కూడ లిఖించేవాడివి. కావున నీవే ఖుర్ఆన్ కరీం భాగాలను సేకరించి వాటిని జమా చేయుము "అని అన్నారు. హజ్రత్ జైద్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ వారు ఒక పర్వతాన్ని ఒక చోట నుండి మరొక చోటుకు తీసుకవెళ్ళమని చెప్పినచో ఆ పని ఖుర్ఆన్ కరీంను జమా చేయుమనే ఆదేశం కంటే చాలా సులువైనది. నాకు అప్పగించిన పని చాలా బాధ్యతయుతమైన పెద్ద పని. కావున నేను కూడ వారిని "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టని పనిని మీరు ఎలా చేపట్టుతున్నారు? " అని అడిగాను.

అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: దేవుని ప్రమాణం! ఇది చాలా మంచి పనియే. ఈ మాటను హజ్రత్ అబూబకర్ రజి పదే పదే పలకడం వలన అల్లాహ్ తాలా నా మనస్సులో కూడ హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలకు కల్పించినట్లుగానే ఈ పని చేయాలనే ఉత్సాహాన్ని కల్పించాడు. మొత్తానికి నేను ఖుర్ఆన్ కరీం భాగాలను ఏకం చేయడం ప్రారంభించాను. ఆ భాగాలు ఖర్జూరపు కొమ్మలపై, తెల్ల రాళ్ళపై, ప్రజల యదలలో నుండి ఏకం చేశాను. ఈ క్రమంలోనే తౌబఅ అధ్యాయపు చివరి భాగం హజ్రత్ అబూ ఖుజామా అన్సారి రజి నుండి నాకు లభించింది. ఈ భాగం వారి నుండి గాకుండా మరొక చోటు నుండి లభించలేదు. లఖద్ జాఅకుం రసూలున్ మ్మిన్ అన్ఫుసికుం అజీజున్ అలైహి మా అనిత్తుం (తౌబఅ:128) ఇక్కడి నుండి తౌబఅ అధ్యాయం చివరి వరకు. మరల ఖుర్ఆన్ కరీం యొక్క ఆ లిఖిత పూర్వక పుటలను హజ్రత్ అబూబకర్ రజి తమ మృతి వరకు తమ వద్దనే దాచిపెట్టారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి జీవిత కాలంలో వారి వద్ద దాచిపెట్టడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ హఫ్సా బిన్త్ ఉమర్ రజి వద్దకుచేరాయి. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ జమాఅల్ ఖుర్ఆన్, హదీస్ సంఖ్య 4986)

ఇమాం బఘ్వీ తమ పుస్తకం షరఅ స్ననఅలో ఖుర్ఆన్ కరీంను జమా చేయు అహదీస్‌లకు అనుబంధంను వ్రాస్తూ ఇలా పేర్కొన్నారు. ఏ ఖుర్ఆన్ నైతే అల్లాహ్ తాలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేశాడో ఆ ఖుర్ఆన్‌ను అనుచర సమాజం రిజ్వానుల్లాహి అజ్మయీన్ ఉన్నది ఉన్నట్లుగా, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా సంపూర్ణముగా జమా చేశారు. అనుచరులు ఖుర్ఆన్ కరీంను జమాఅ చేయడానికి గల కారణంను గూర్చి హదీస్‌లలో ఈ విధముగా గలదు. ముందుగా ఖుర్ఆన్ కరీం ఖర్జూరపు కొమ్మల, రాళ్ళ పెచ్చులపై, ఇనుముపై ఖుర్ఆన్ కంఠస్తుల యదలో ఉండేది. కావున ఖుర్ఆన్ కంఠస్తుల అమరత్వం వలన ఖుర్ఆన్ మజీద్ ఎక్కడ వృధా అయిపోతుందో అని అనుచరులు ఆందోళన చెందుతూ హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకున్నారు. ఆపై వారికి ఖుర్ఆన్ కరీంను ఒకచోట జమా చేయమని సలహా ఇచ్చారు. ఈ పని మొత్తం అనుచరుల అందరి ఏకాభిప్రాయంతో మొదలైంది. అందుకే వారు ఖుర్ఆన్ కరీం భాగాలు తారుమారు కాకుండా ఏ విధముగానైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారు విన్నారో అదే క్రమంలో ఏకం చేయడం ప్రారంభించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు ఖుర్ఆన్ మజీద్ ను చదివి వినిపించే వారు, ఇప్పుడు మన ముందు ఉన్న క్రమంలోనే అనుచరులకు హుజూర్ (స) ఖుర్ఆన్‌ను నేర్పించేవారు. ఈ క్రమపద్ధతిని జిబ్రాయిల్ స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నేర్పించారు. హుజూర్ (స)కు జిబ్రాయిల్ ప్రతీ సూక్తి అవతరణ తరువాతఈ సూక్తిని ఫలాన అధ్యాయపు ఫలాన సూక్తి తరువాత లిఖించుమని చేప్పేవాడు. (షరఅ స్ననతు, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ జమాఅల్ ఖుర్ఆన్, సంఖ్య 1232, సంపుటి 2, పుట 484-485, అల్ మక్తబతు అత్తౌఫీఖీయతు 2014)

ఖుర్ఆన్ కరీంను జమాచేయు పని హజ్రత్ అబూబకర్ రజి కాలంలో జరిగింది. హజ్రత్ అలీ రజి ఈ పనిని గూర్చి ఇలా తెలియజేశారు. అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజిను కరుణించుగాకా!. వారు అందరి కంటే ముందుగా ఖుర్ఆన్ మజీద్‌ను ఒక పుస్తక రూపంలో సురక్షితముగా బధ్రపరిచారు. (ముసన్నిఫ్ ఇబ్నే అబూ షైబ, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, కథనం సంఖ్య 30856, అనువాదం సంపుటి 8, పుట 827, మక్తబ రహ్మానియ లాహోర్)

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ తాలా అన్హు ఖుర్ఆన్‌ను జమాఅ చేయు ప్రక్రియను గూర్చి ఇలా తెలిపారు: " అప్పటి వరకు కాకుండా ఏ పని అయినా మిగిలి ఉన్నచో అది ఖుర్ఆన్ షరీఫ్ ఒక గ్రంథ రూపంలో జమా కాకపోవడమే. ఎప్పుడైతే ఈ 500ల మంది ఖుర్ఆన్ కంఠస్తులు ఆ యుద్ధంలో " అనగా యమామ యుద్ధంలో "అమరులైన విషయం తెలిసిందో, అప్పుడే హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్‌రజి వద్దకు చేరుకొని వారితో ఇలా అన్నారు. ఒక యుద్ధంలోనే 500ల మంది ఖుర్ఆన్ కంఠస్తులు అమరులైనారు. ఇక ముందు మనం ఇంకా చాలా యుద్ధాలు చేయవలసి యున్నది. ఒకవేళ మిగిలిన ఖుర్ఆన్ కంఠస్తులు కూడ అమరులైనచో ప్రజలకు ఖుర్ఆన్ విషయంలో అనుమానాలు మొదలవుతాయి. అందుకే ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా ఖుర్ఆన్‌ను ఒక గ్రంథ రూపంలో జమా చేయడం మంచిది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ముందుగా ఈ పనిని తిరస్కరించారు. కాని చివరికి ఒప్పుకున్నారు.

హజ్రత్ అబూబకర్ రజి జైద్ బిన్ సాబిత్ రజిను ఈ పని కోసం నియమించారు. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో కూడ ఖుర్ఆన్ కరీంను లిఖించేవారు. కావున వీరికి సహకరించడం కోసం ప్రముఖ అనుచరులను కూడ నియమించారు.

నిజానికి చూసుకున్నచో వేలాది మంది అనుచరులు ఖుర్ఆన్ షరీఫ్‌ను కంఠస్తం చేశారు. కాని ఖుర్ఆన్ షరీఫ్‌ను లిఖిత పూర్వకముగా పొందుపర్చునప్పుడు అట్టి వేలాది అనుచరులను ఏకం చేయడం అసాధ్యం కావున హజ్రత్ అబూబకర్ రజి ఖుర్ఆన్ కరీంను గత లిఖిత పూర్వక పుటల నుండి ఉన్నది ఉన్నట్లుగా చూసి వ్రాయమని ఆదేశించారు. దానికి తోడుగా కనీసం ఇద్దరు ఖుర్ఆన్ కంఠస్తులైన ఆ లిఖితమును బలపర్చాలని జాగ్రతలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఖుర్ఆన్ షరీఫ్ లిఖించబడిన అనేక రకాల తోళ్ళలను, ఎముకలను ఒకచోట జమా చేశారు. ఆ తరువాత ఖుర్ఆన్ కంఠస్తులు ఆ జమాను బలపర్చారు. ఒకవేళ ఖుర్ఆన్ షరీఫ్ విషయంలో ఏమైన అనుమానం ఉన్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయం మరియు ఖుర్ఆన్‌ను జమా చేయు సమయం మధ్య కాలంను గూర్చి ఉండవచ్చును. కాని ప్రతి రోజు పఠించబడే గ్రంథమును మరియు ప్రతి సంవత్సరం రమజాన్ మాసంలో ఖుర్ఆన్ కంఠస్తులు ఎలుగెత్తి చదువుతూ ఇతర ముసల్మానులకు వినిపించే గ్రంథమును, వేలాది మంది ప్రజలు మొదటి నుండి చివరి వరకు పూర్తి గ్రంథమును కంఠస్తము చేసిన గ్రంథమును , ఒక గ్రంథరూపంలో లేకున్నా రెండు పదుల సంఖ్యలో గల అనుచరులు లిఖించిన ఆ గ్రంథమును, విడి విడిభాగాలలో లిఖించబడిన ఆ పూర్తి గ్రంథము మొత్తాన్ని ఒక గ్రంథముగా జమా చేయడం ఏవరికైన కష్టతరము అవుతుందని భావించగలరా?. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి కాలంలో కూడ ఖుర్ఆన్ సూక్తులను లిఖించుటకు నియమించ బడిన మరియు కంఠస్తం చేసిన వ్యక్తికి కూడ కష్టతరము అవుతుందని ఎవరైనా భావించగలరా?. నిజానికి ఖుర్ఆన్ కరీం ప్రతీరోజు పారాయణం చేయబడుతుంది. అలాంటి ఈ గ్రంథములో ఏదైన తప్పు జరిగినచో ఖుర్ఆన్ కంఠస్తులు ఆ తప్పును పట్టుకోకుండా ఉండగలరా?. ఒకవేళ ఇలాంటి నిదర్శనాన్ని అనుమానించినచో ఇక ప్రపంచంలో ఎలాంటి సాక్ష్యం కూడ నిదర్శనంగా నిలువదు.

వాస్తవమేమనగా, ఖుర్ఆన్ షరీఫ్ ఉన్నంత సురక్షితముగా ప్రపంచంలోని ఏ లిఖిత పూర్వక గ్రంథము కూడ సురక్షితముగా లేదు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్,

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 432-433)

ఆ తరువాత వారు రజి ఖుర్ఆన్ కరీం అసలైన రూపంలోనే ఉన్నదని, ఎలాంటి మార్పులు చేర్పులు జరుగలేదని తెల్పుటకు ఒక ఆధారాన్ని తెలిపారు. మార్పులు చేర్పులు జరిగాయని, ముందుగా అలా ఉండేది, ఇప్పుడు ఇలా ఉంది అని ఆరోపణలు చేస్తుంటారు. ప్రస్తుత రోజులలో కూడ ఈ ఆరోపణలు చేస్తుంటారు. అందుకు సమాధానం ఇది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఆరోపణకు సమాధానంను ఇస్తూ ఇలా తెలిపారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖుర్ఆన్ కరీంను పూర్తిగా లిఖించలేదని ఒక ఆరోపణ చేస్తుంటారు. అందుకు సమాధానం ఏమిటనగా, ఈ వాదన సరైనది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే ఖుర్ఆన్ కరీంను నిశ్చయముగా పూర్తిగా లిఖించడం జరిగింది." లిఖించబడలేదు అనే వాదన తప్పుడు వాదన. లిఖించబడింది. " హజ్రత్ ఉస్మాన్ రజి గారి కథనము ఇలా గలదు. ఏ భాగమైన అవతరించినచో వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖకులను పిలిపించి ఆ భాగాన్ని ఫలాన చోట లిఖించమని ఆదేశించేవారు. ఇంతటి చారిత్రాత్మక ఆధారం ఉన్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖుర్ఆన్ పూర్తిగా లిఖించబడలేదు అని వాదించడం మూర్ఖత్వం అవుతుంది. మరి హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఎందుకు లిఖించే కార్యక్రమాన్ని చేపట్టారు? అని ప్రశ్నించినచో అందుకు సమాధానం ఏమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖుర్ఆన్ కరీం నేడు ఉన్నట్లుగా ఒక్క గ్రంథములో రూపంలో ఉండేది కాదు. అందుకే హజ్రత్ ఉమర్ రజికు ప్రజలు ఎక్కడ ఖుర్ఆన్ మజీద్ సురక్షితముగా లేదని భావిస్తారో అనే ఆలోచన కల్గింది. అందుకే వారు రజి ఈ అంశంను గూర్చి హజ్రత్ అబూబకర్ రజితో" ఇన్ని అరా అన్ తఅముర జమ్అల్ ఖుర్ఆని అనగా మీరు ఖుర్ఆన్‌ను ఒక గ్రంథ రూపంలో ఏకం చేయమని ఆదేశించినచో బాగుటుంది" అని అన్నారు. అంతేగాని మీరు ఆ గ్రంథాన్ని మరల లిఖింపజేయండి అని అనలేదు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి జైద్ రజిను పిలిపించి ఖుర్ఆన్‌ను జమాఅ చేయమని ఆదేశించారు. ఈక్రమంలోనే ఇజ్‌మఅహు అని అన్నారు. వాటిని ఒకచోట జమా చేయండి. అంతేగాని వాటిని మరల వ్రాయించండి అని అనలేదు. మొత్తానికి పదాలే ఈ విషయాన్ని తెల్పుచున్నాయి. అనగా ఆ నాటి వరకు ఖుర్ఆన్ పుటలను ఒక గ్రంథముగా సమకూర్చడమే ప్రశ్న గాని ప్రతులను వ్రాయించడం కాదని అర్థమవుతుంది. (ఫజాయిలుల్ ఖుర్ఆన్ (1) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 10, పుట 514-515)

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఖుర్ఆన్ కరీంను ఒక గ్రంథముగా సమకూర్చడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చేయబడిన మరొక ఘనకార్యమేమనగా అరబ్ మొత్తానికి ఒక విధముగా చెప్పాలంటే అప్పటి వరకు ఉన్నటు వంటి ప్రపంచ ముసల్మానులందరు ఒకే ఖిరాఅత్‌తో పఠించేలా చేశారు.

ఈ క్రమంలోనే హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో ఖుర్ఆన్ కరీంను వ్యాపింప జేయు అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ రజి తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో వివిధ తెగలకు చెందిన ప్రజలు వివిధ విధానాలలో ఖుర్ఆన్‌ను పఠిస్తున్నారని, ఫలితముగా ముస్లిమేతరులపై ఇది చాలా చెడు ప్రభావాన్ని చూపుతుందని, ఖుర్ఆన్ కరీం యొక్క నూతన ప్రతులు వచ్చాయని ప్రజలు భావిస్తారని ఫిర్యాదు అందినది. ఈ ఖిరఅత్ అర్థమేమనగా, కొందరు ఒక పదాన్ని తలకట్టుతో పఠించగా, మరి కొందరు ఆ పదాన్నే గుడితో పఠించసాగారు. మరి కొందరు ఏకముగా కొమ్ముతో పఠించేవారు. అరబి భాషలో ఈ మూడు ఉచ్చరణలకు ఏదో ఒక అర్థం ఉంటుంది. ఇది అరబి భాష యొక్క ప్రత్యేకత. అందుకే అరబి తెలియని వ్యక్తి ఈ పఠనాన్ని విన్నచో వీరు ఇలా పఠిస్తున్నారు, వారు అలా పఠిస్తున్నారు అని అర్థం చేసుకుంటాడు. నిజానికి ఇరువురు పఠించేది ఒకే పదాన్ని. కావున ఈ కల్లోల పరిస్థితి నుండి కాపాడడం కోసం హజ్రత్ ఉస్మాన్ రజి ఒక మార్గాన్ని అవలంభించారు. అదేమనగా హజ్రత్ అబూబకర్ రజి కాలంలో జమా చేసిన ఖుర్ఆన్‌ను అనేక ప్రతులలో వ్రాయించారు. వాటిని వివిధ దేశాలకు పంపించి ఇందులో ఉన్న విధముగానే ఖుర్ఆన్ పారాయణం చేయాలని, వేరే విధముగా పారాయణం చేయకూడదని ఆదేశించారు. హజ్రత్ ఉస్మాన్ రజి చేసిన ఈ పని ఏ మాత్రం తప్పు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలు వివిధ తెగలుగా వివిధ ప్రాంతాలలో వేరు వేరుగా జీవనం కొనసాగించేవారు. అనగా ఒక తెగవారు మరొక తెగతో వేరుగా జీవించేవారు. అందుకే వారు వారి వారి పద్ధతిలో పదాలను ఉచ్చరించేవారు. అనగా ప్రతి ఒక్కరి మాట్లాడే విధానము వేరుగా ఉండేది. కాని వీరందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో ఏకమై అరబ్ ప్రజలందరు ఒక గౌరవప్రదమైన జీవితాన్ని జీవించారు. ఫలితముగా అరబి భాష ఒక సాధారణ భాషగా కాకుండా ఒక విజ్ఞానభరిత భాషగా వెలిసింది. అరబ్‌లలో అధికులు చదవడం, వ్రాయడం కూడ నేర్చుకున్నారు. ఈ కారణం చేత ప్రతి వ్యక్తి అతడు ఏ తెగకు చెందిన వాడైనను తన సౌలభ్యం కొరకు ఆయా పదాలను వారి వారి ఉచ్చరణలకు అనుగుణముగా ఉచ్చరించడం ప్రారంభించారు. అలా అరబి దేశభాషగా పరివర్తనం చెందింది. కావున ప్రజలందరు ఒకే భాషకు అలవాటు పడినప్పుడు మరల వారికి వారి వారి తెగకు చెందినయాసలో ఖుర్ఆన్ పారయణం చేయుటకు అనుమతించడం ఏ మాత్రం సమంజసం కాదు. అలా అనుమతించినచో అరబ్బేతరులకు ఎదురు దెబ్బ తగలవచ్చును. అందుకే హజ్రత్ ఉస్మాన్ రజి మక్కా లో ఉచ్చరించే విధానంను అనుసరించి ఖుర్ఆన్ షరీఫ్‌ను గుణితాలతో వ్రాయించి అన్ని దేశాలకు పంపించారు. ఆపై ఇక నుండి మక్కా ఉచ్చరణలో కాకుండా మరే ఉచ్చరణలో ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయకూడదని ఆదేశించారు. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోక పోవడం వలనే పాశ్చాత్య దేశాల, ఇతర జాతులకు చెందిన రచయితలు హజ్రత్ ఉస్మాన్ రజి ఏదో ఒక క్రొత్త ఖుర్ఆన్‌ను తయారు చేయించారని, లేక హజ్రత్‌ఉస్మాన్ రజి ఖుర్ఆన్‌లో ఏవో మార్పులు చేర్పులు చేయించారని ఆరోపణలు చేస్తుంటారు. కాని పైన పేర్కొనబడింది మాత్రమే వాస్తవం. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 433-434)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినారు:

"నిశ్చయముగా ఖుర్ఆన్ దైవవాణిచేత అవతరించబడినది. అందులో ఉన్నదంతయు చివరికి పదాలు, చిహ్నపు గుర్తులు అన్నియు ఖచ్చితముగా క్రమేణా దైవవాణి ద్వార తెల్పబడినవి. అల్లాహ్ తాలా ఆ గ్రంథాన్ని ఎంతో జాగ్రతగా దేవదూతల పరిరక్షణలో అవతరింపజేశాడు. ఆ తరువాత ఆ గ్రంథాన్ని అన్ని రకాలుగా జాగ్రత పర్చడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఏ ఒక్క సూక్ష్మాంశమును వదిలివేయలేదు. వారు తమ కన్నుల ముందు ఒక్కొక్క సూక్తిని ఏ విధముగానైతే ఆ (ఖుర్ఆన్) గ్రంథం అవతరించసాగిందో ఆ విధముగానే లిఖింప జేసేవారు.

అలా వారు ఆ గ్రంథాన్ని సంపూర్ణముగా జమా చేశారు. స్వయముగా వారే సూక్తులను క్రమంలో వ్రాయించారు. వాటిని జమా చేశారు. నమాజ్‌లలో, నమాజ్ లేని సమయాలలో ఆ గ్రంథాన్ని క్రమేణా పారాయణం చేసేవారు, చేయించేవారు. ఆ తరువాత వారు ఈ ప్రపంచంను వీడిపోయారు. తమ గొప్ప మిత్రుడు, ప్రియమైన సకల లోకాల సంరక్షకుడి వద్దకు చేరుకున్నారు. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "వారి తరువాత మొదటి ఖలీఫా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వినిన ప్రకారంగా ఆయా అధ్యాయాలన్నింటిని ఒక గ్రంథరూపంలో జమా చేశారు. మరల (హజ్రత్ ) అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు తరువాత మూడవ ఖలీఫా (హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హు) కు అల్లాహ్ తాలా భాగ్యాన్ని అనుగ్రహించడం వలన వారు రజి ఖురైష్‌ల మాతృ భాష ప్రకారం ఖుర్ఆన్‌ను ఒకే ఉచ్చరణలో పారాయణం చేయుటకు తగిన చర్యలు తీసుకొని, ఆ ఉచ్చరణతో కూడిన పారాయణంనే అన్ని దేశాలలో విస్తరింపజేశారు. " (హమామతుల్ బుష్రా, (అనువాదం ) పుట 101-102)

ఇప్పుడు తలెత్తుతున్న ప్రశ్న ఏమిటనగా, హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారు సమీకరించిన పుటలు ఎప్పటి వరకు సురక్షితముగా ఉన్నాయి?. దీనిని గూర్చి ఈవిధముగా లిఖించబడింది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్‌రజి గారు హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి ద్వారా ఖుర్ఆన్ కరీంను ఒక గ్రంథరూపంలో క్రమబద్దీకరించారు. ఆ క్రమబద్దీకరణనే సిద్దీఖీ పుటలు అని పిలిచేవారు. ఈ పుటలు హజ్రత్ అబూబకర్ రజి వద్ద వారి మరణం వరకు ఉన్నాయి. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చాయి. కాని హజ్రత్ ఉమర్ రజి ఆ పుటలను విశ్వాసులకు మాతృమూర్తి అయినా హజ్రత్ హఫ్సా రజికు అప్పగిస్తూ ఈ పుటలను ఏ వ్యక్తికి ఇవ్వకూడదు. ఒకవేళ ఎవరైన ప్రతులుగా వ్రాసుకోదలచినచో లేదా తమ ప్రతులలోని పదాలను సరిచేసుకో దలచినచో వారిని ప్రయోజనం పొందనివ్వుము అని సూచించారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఉస్మాన్ రజి తమ ఖిలాఫత్ కాలంలో హజ్రత్ హఫ్సా రజి నుండి బదులుగా ఆ ఖుర్ఆన్ ప్రతిని తీసుకొని మరికొన్ని ఖుర్ఆన్ ప్రతులను వ్రాయించారు. ఆ తరువాత ఆ ముఖ్య ప్రతిని హజ్రత్ హఫ్సా రజికు తిరిగి ఇచ్చివేశారు. ఆ తరువాత మర్వాన్ మదీనాకు పాలకుడైన తరువాత ఆ ముఖ్య ప్రతిని అతడు హజ్రత్ హఫ్సా రజి నుండి తీసుకోవాలని చూశాడు కాని హజ్రత్ హఫ్సా రజి ఇవ్వడానికి తిరస్కరించారు. హజ్రత్ హఫ్సా రజి మృతి చెందిన తరువాత మర్వాన్ ఆ ముఖ్య ప్రతిని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి నుండి తీసుకొని దానిని పోగొట్టాడు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి ఆ ముఖ్య ప్రతిని మరికొన్ని ప్రతుల రూపంలో వ్రాయించి జాగ్రతపరిచారు. (సీరుస్సహాబ, సంపుటి 1, పుట 44, దారుల్ ఇషాఅత్ కరాచి, 2004) (ఫతహుల్ బారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ జమఅల్

ఖుర్ఆన్..................అఖ్, సంపుటి 8, పుట 636-637, దారుల్ రియాన్, లిత్తరాసుల్ ఖాహిర 1887)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి అన్నిట కంటే ముందు ఏయే ఏయే పనులనైతే చేపట్టారో, లేదా ఏయే ఏయే కార్యాక్రమాలను అందరి కంటే ముందుగా స్వయముగా వారే ప్రారంభించారో వాటికి అవ్వలియాతే అబూబకర్ రజి అని నామకరణం చేయడమైనది. అనేక విషయాలున్నాయి. వారు అన్నిటికంటే ముందుగా ఆచరించినటు వంటి పనులు చాలా ఉన్నాయి. వారు రజి అందరి కంటే ముందు ఇస్లాంను స్వీకరించారు. రెండవ విశిష్టత ఏమిటనగా, వారు రజి మక్కా నగరంలో తమ ఇంటి ముందు  మొట్టమొదటి మస్జిద్‌ను నిర్మింపజేశారు. మూడవ విశిష్టత ఏమిటనగా, వారు రజి మక్కాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షంలో నిలబడి మక్కాకు చెందిన ఖురైష్‌లతో పోరాడినారు. నాలుగవ విశిష్టత ఏమిటనగా, ఇస్లాంను స్వీకరించడం వలన ఖురైష్‌ల చేతిలో పీడించబడుతున్న అనేక మంది బానిసలను, బానిసరాళ్ళను  కొనుగోలు చేసి వారిని విడిచిపెట్టారు. ఐదవ విశిష్టత ఏమిటనగా, మొట్టమొదటి సారిగా ఖుర్ఆన్ కరీంకు ఒక గ్రంథరూపంలో జమాచేశారు. ఆరవ విశిష్టత ఏమిటనగా, వారు రజి ఖుర్ఆన్‌కు మొదట ముస్‌హఫ అని నామకరణం చేశారు. ఏడవ విశిష్టత ఏమిటనగా, నాలుగురు ఖలీఫాలలో మొదటి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. ఎనమిదవ విశిష్టత ఏమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలోనే వారు మొదటి సారిగా హజ్ యాత్రికులకు అమీర్‌గా నియమించబడ్డారు. తొమ్మిదవ విశిష్టత ఏమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలోనే అందరి కంటే ముందుగా ముసల్మానులకు నమాజ్ చదివించుటకు ఇమాంగా నియమించబడ్డారు. పదవ విశిష్టత ఏమిటనగా, ఇస్లాంలో మొదటిసారిగా బైతుల్ మాల్ వ్యవస్థను స్థాపించారు. పదకొండవ విశిష్టత ఏమిటనగా, ఇస్లాంలోనే ముసల్మానుల చేత భృతిని నియమింపజేసుకున్న మొదటి ఖలీఫా వారు. పన్నెండవ విశిష్టత ఏమిటనగా, తమ తరువాత ఖలీఫా కొరకు  పేరును ప్రతి పాధించిన మొదటి ఖలీఫా వీరు. హజ్రత్ ఉమర్ రజి పేరును ప్రతిపాధించారు.  పదమూడవ విశిష్టత ఏమిటనగా, వారి బైఅత్ తీసుకుంటున్న సమయంలో వారి తండ్రి హజ్రత్ అబూ ఖుహాఫా గారు ప్రాణాలతో ఉన్నారు. అలాంటి మొదటి ఖలీఫా గారు వీరు. పద్నాల్గవ విశిష్టత ఏమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిరుధును ప్రధానం చేసిన మొదటి వ్యక్తి కూడ వీరు. పదిహేనవ విశిష్టత ఏమిటనగా, వారి వంశంలోనే నలుగు తరాల వారు అనుచరులయ్యే భాగ్యంను పొందిన మొదటి వ్యక్తి వారు. అనగా వారి తండ్రి హజ్రత్ అబూ ఖుహాఫా రజి గారు అనుచరులు, స్వయముగా వారు రజి కూడ అనుచరులు, వారి కుమారుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజి కూడ అనుచరులు, వారి మనుమడు హజ్రత్ ముహమ్మద్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజి కూడ అనుచురులు. ఈ నలుగురు అనుచరులు.

(సిద్ధీఖ్, ప్రొఫేసర్ అలీ ముహ్‌సిన్ సిద్ధీఖీ, పుట 381-382)

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి విశిష్టతలను గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. వారి శుభప్రదమైన రూపు రేఖలను గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా గారు ఈ విధముగా ఉల్లేఖించారు. అనగా వారిని ఆధారం చేసుకొని ఈ విషయాన్ని తెల్పడం జరిగింది. వారు ఒక కాలినడకన నడుస్తున్న అరబ్ వ్యక్తిచూశారు. ఆ సమయంలో వారు తమ పల్లకిలో ఉన్నారు. వారు రజి ఇలా తెలిపారు. నేను ఆ వ్యక్తిని మించి హజ్రత్ అబూబకర్ రజిను పోలిన మరొక వ్యక్తిని చూడలేదు. కథకుడు ఇలా తెలిపాడు. మేము హజ్రత్ ఆయిషా రజిను  హజ్రత్ అబూబకర్ రజి గారి రూపు రేఖలను గూర్చి తెల్పమని విన్నవించుకోగా, వారు రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఎరుపు రంగులో ఉండేవారు. బక్కపల్చగా, చెంపలపై మాంసం తక్కువగా ఉండేది. నడుము కొంత మొత్తగా కొంచం వంగినట్లుగా ఉండేది. వారి రజి గారి లుంగి కూడ వారి నడుముపై ఉండకుండా క్రిందికి జారుతూ ఉండేది. ముఖములో కూడ మాంసం తక్కువగా ఉండేది. ముఖము నిండుగా ఉండేది కాదు. కన్నులు లోనికి వెళ్ళిపోయాయి, నొసలు ఎత్తుగా ఉండేది. (అత్తబ్ఖాతుల్  కుబ్రా, సంపుటి 3, పుట 140, అబూబకర్ సిద్ధీఖ్ రజి, వ మన్ బనూ తైమీమ్ బిన్ మర్రతు బిన్ కఅబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇబ్నే సీరీన్ ఇలా పేర్కొన్నారు. నేను హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజిను హజ్రత్ అబూబకర్ రజి తమ తల వెంట్రుకలకు రంగు వేసుకునేవారా? అని అడిగాను. అందుకు వారు అవును, గోరింటాకు వేసుకునేవారు, కతమ అనే రంగును వారు రజి తమ తలకు గడ్డానికి వేసుకునేవారు అని సమాధానం ఇచ్చారు. కతమ అనేది ఒక చెట్టు వేరు పేరు. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్, బాబ్ షయిబ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 4304, సంపుటి 12, పుట 248-249,మఅ అనుబంధం, నూరు ఫౌండేషన్ రబ్వా)

దైవభీతి మరియు నిష్టాపరత, ధార్మికతను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ రబీఅ బిన్ జాఫర్ మరియు హజ్రత్ అబూబకర్ రజికు కొంత భూమిని బహుమానంగా ఇచ్చారు. ఇరువురు ఒక చెట్టు విషయంలో విభేదించుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి వాదించు  క్రమంలో ఏదో కఠినమైన పదాన్ని పలికారు. కాని తరువాత వారు చాలా సిగ్గుపడ్డారు. అందుకే వారు రజి రబీఅతో  నీవు కూడ నన్ను అలాంటి కఠిన పదంతో దూషించుము, ఫలితముగా మాటకు మాట చెల్లు అవుతుందని అన్నారు. ఏ విధముగానైతే నేను కఠిన పదాన్ని పలికానో అదే విధముగా నీవు కూడ కఠిన పదాన్ని పలుకుము అని అన్నారు. కాని హజ్రత్ రబీఅ రజి తిరస్కరించారు. వారు ఇరువురు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నారు. జగినందతయు వినిపించారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు రబీఅ నీవు కఠిన పదాన్ని పలుకకుము. కాని ఘఫరల్లాహు లక యా అబాబక్‌రిన్ ఓ అబూబకర్! అల్లాహ్ నిన్ను క్షమించునుగాకా! అని దుఆ చేయుము అని సూచించారు. అప్పుడు వారు కూడ అలాగే దుఆ చేశారు.  హజ్రత్ అబూబకర్ రజి ఆ దుఆను విన్నవెంటనే ఎంతగా ప్రభావితులైనారనగా ఎక్కి ఎక్కి పడి ఏడుస్తూ ఇంటికి తిరిగి వచ్చారు. (ఫతహుల్ బారి, షరఅ సహి బుఖారి, లి ఇబ్నే హజర్ ఉస్కాలాని, సంపుటి 7, పుట 31, హదీస్ 3661, ఖదీమి కుతుబ్ ఖాన ఆరామ్ బాగ్, కరాచి. )

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ఒకచెట్టుపై ఒక పక్షిని చూశారు. వారు దానితో ఇలా అన్నారు. ఓ పక్షి! నీకు శుభవార్త. అల్లాహ్ ప్రమాణం! నేనునీ లాగా ఉంటే ఎంత బాగుండునో, నీవు చెట్టుపై కూర్చొని పండ్లు తింటావు. ఆపై ఎగిరిపోతావు. నిన్ను ఎవరు ఏమి అడుగరు. నీకు ఎలాంటి శిక్ష కూడ లేదు.

అల్లాహ్ ప్రమాణం! నేను దారికి ప్రక్కన ఉండే ఒక చెట్టునైనచో బాగుండేది. ఒంటెలు నా ప్రక్క నుండి వెళ్ళేవి. నన్ను పట్టుకొని తన నోటిలో వేసుకునేది. నన్ను నమిలేది. ఆ తరువాత నన్ను అది త్వరగా మ్రింగేది. ఆ తరువాత ఒంటె పేడ రూపంలో నన్ను బయటికి వదిలేది. నేను మానవున్ని కాకుండా ఉన్నచో బాగుండేది. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 12, పుట 237, కితాబుల్ ఫజాయిల్, బాబ్ ఫజాయిలుల్ సహ్హాబా, హదీస్ 35694, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అన్నిసా అధ్యాయపు 41 సూక్తి " వయఖూలుల్ కాఫిరూ యా లైతని కుంతు తురాబన్ అనగా అవిశ్వాసులు ఇలా అంటారు.నేను మట్టిని అయితే ఎంత బాగుండునో " ని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు. కొందరు ముస్లిం వర్గీయులు అనుచరుల రజి పట్ల ఎంతగా అసూయను కల్గియున్నారనగా, వారు ఎంతో నిసిగ్గుగా "హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయంలో ఈ వాక్యానే పలికేవారు కావున వారు అవిశ్వాసులని నిరూపితమైంది" అని అంటారు. అనగా హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని  అనగా వ యఖూలుల్ కాఫిరు  యా లైతని కుంతు తురాబ పలికేవారు అందుకే వారు అవిశ్వాసులు నవూజు బిల్లాహ్ అని అంటారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " ఒకవేళ ఈ కథనము నిరూపితమైనదే అయినచో " అనగా నిజమైన కథనమే అయినచో " మరియు హజ్రత్ అబూబకర్ రజిను గూర్చియే అయినచో అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి గారి విశ్వాసు స్థాయి దృష్ట్యా ఈ వాక్యానికి అర్థం అవిశ్వాసుల మాటలను తిరస్కరించువారు అనగా అబూబకర్ రజి ఇలా ఆలోచించేవారు. బహుశా అల్లాహ్ తాలా నాతో ఇలా వ్యవహరించినచో ఎంత బాగుండేది. అనగా నా సత్కార్యములకు అతడు ప్రతిఫలములను ఇవ్వకుండా నా తప్పులకు అతడు శిక్షించ కుండా ఉన్నచో ఎంత బాగుండేది. ఈ వాక్యము ఒక సంపూర్ణ విశ్వాసి వాక్యము అనబడుతుంది. హదీస్‌లలో స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి కూడ ఇలా పేర్కొనబడింది. హుజూర్ (స) ఇలా తెలిపేవారు. నేను నా మంచి పనుల వలన క్షమించబడను. కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన క్షమించబడుతాను.  కాఫిర్ అనే పదం ఇక్కడ ఎగతాళి కొరకు ఉచ్చరించబడింది. అనగా ఎవరైతే యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత సమీపంలో ఉండేవారో, ఎవరైతే తమ సంపదనంతయు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అర్పించేవారో, ఎవరైతే 11 సంవత్సరాల తన కుమార్తె వివాహం 54 లేదా 55 సంవత్సరాల హుజూర్ (స)తో చేశారో, ప్రస్థానం సందర్భంలో ఒకవైపు మక్కావారందరు వ్యతిరేకిస్తున్న తరుణంలో హుజూర్ (స) కేవలం హజ్రత్ అబూబకర్ రజిను తోడుగా తీసుకొని నిలబడ్డారో అట్టి వారిని గూర్చి ఈ ప్రజలు అవిశ్వాసుడు అంటున్నారు. ఎంతటి విచిత్రం. ఖుర్ఆన్ కరీం ఎగతాళిగా అడుగుతుంది ఇన్ని త్యాగాలు చేయువ్యక్తి అవిశ్వాసుడా?. " ఒకవేళ హజ్రత్ అబూబకర్ రజిను గూర్చియే ఈ సూక్తి అయినచో ఇది కేవలం ఎగతాళిగా ఉపయోగించబడింది. ఇంతటి త్యాగాలు చేయు వ్యక్తి ఎలా అవిశ్వాసుడు అవుతాడు. " కాని ఎవరి

ఆచరణలు వీరి ఆచరణలకు భిన్నముగా కూడ సరితూగవో అట్టి ప్రజానికం మాత్రం తమకు తాము విశ్వాసులుగా చెప్పుకుంటారు."

(తఫ్సీరే సఘీర్, అన్నిసా అధ్యాయం, సూక్తి 41, పుట 798 అనుబంధం).

హజ్రత్ అబూబకర్ రజి మరణ సమయం సమీపిస్తున్న తరుణంలో వారు రజి హజ్రత్ ఆయిషా రజి ను పిలిపించి ఇలా అన్నారు. ఓ నా కుమార్తే!. ప్రజలలో నాకు అందరి కంటే ఎక్కువ ప్రియమైన, గౌరవమైన వ్యక్తివి నీవే అని నీకు కూడ తెలుసు. నేను నా ఫలాన ప్రాంతంలోని భూమిని నీకు బహుమానంగా ఇచ్చాను. ఒకవేళ నీవు దానిని ఆధీనపర్చుకున్నచో, దానిని నుండి ప్రయోజనాన్ని పొందుచున్నచో ఆ భూమి ఖచ్చితముగా నీకే చెంది ఉండేది. కాని ఇప్పుడు అది నా వారసులందరికి వర్తిస్తుంది. కావున నీవు దానిని తిరిగి ఇచ్చినచో నేను సంతోషిస్తాను. ఆ బహుమానం ను నీవు తిరిగి ఇచ్చివేయుము. ఎందుకనగా నీవు దానిని సాగుచేసుకోలేదు. నా జీవితమంతయు ఆ భూమి నా దగ్గరే ఉండిపోయింది కావున ఆ భూమి కూడ నా పిల్లలందరిలో అల్లాహ్ గ్రంథము మేరకు పంచబడును. అప్పుడు నేను నా ఏ కుమారుడికి లేదా కుమార్తెకు మరొక కుమారుడిపై గాని లేదా కుమార్తెపై గాని ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వని స్థితిలో నేను అల్లాహ్ చేరుకుంటాను. అప్పుడు హజ్రత్ ఆయిషా రజి మీ ఆదేశానుసారం ఒక్కొక్క అక్షరం ప్రకారం నడుచుకోవడం జరుగుతుంది అని సమాధానం ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 145-146, జికర్ వసియ్యత్ అబూబకర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (తారీఖుల్ ఖులఫా అల్లామా సుయూతి (అనువాదం) పుట 89, ప్రచురణ నఫీస్ అకాడమి కరాచి)

ఇప్పుడు నేను ప్రస్తావించే ఘటన ఇంతకు ముందు కూడ ప్రస్తావించడం జరిగింది. కాని వారి రజి విశిష్టతల భాగంలోఇక్కడ కూడ మరల ప్రస్తావించు తున్నాను.

అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజికు ఖిలాఫత్‌తో సత్కరించిన తరువాత జరిగిన సంఘటన ఇది. బట్టల వ్యాపారం చేస్తున్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మరుసటి రోజు తమ అలవాటు ప్రకారం భుజముపై బట్టల మూటను పెట్టుకొని వీధిలోకి బయలుదేరుచున్నారు.

దారిలో హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ రజిలు ఎదురైనారు. వారు ఇరువురు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! ఎక్కడికి వెళ్ళుచున్నారు? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను వ్యాపారం కోసం వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వారు ఇరువురు మీరు రజి ముసల్మానుల పాలకులు. రండి మేము మీకు కొంత భృతిని ఏర్పాటు చేస్తాము. మీరు ఇంటికి వెళ్ళండి, మీ కోసం భృతిని ఏర్పాటు చేస్తాము. వ్యాపారం చేయవలసిన అవసరం లేదు అని అన్నారు. (సీరస్సహాబ, సంపుటి 1, పుట 77)

అల్లామా ఇబ్నే సఆద్ రజి భృతికి చెందిన వివరాలను ఈ విధముగా తెలిపారు. వారి రజికి రెండు వస్త్రాలు ఇచ్చేవారు. అవి పాత పడగానే వాటిని తిరిగి ఇచ్చి వాటికి బదులుగా క్రొత్తవి తీసుకునేవారు. ప్రయాణం చేయడానికి ఒక ఒంటె , ఖిలాఫత్ కంటే ముందు వారికి అయ్యే ఖర్చు ప్రకారం తమ కోసం తమ కుటుంబ సభ్యుల కోసం ఖర్చులను తీసుకునేవారు. (సీరస్సహాబ, సంపుటి 1, పుట82)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇస్లామీయ ప్రపంచానికి ఒక చక్రవర్తి. కాని వారికి ఏమి లభించేవి?. ప్రజల సంపదను వారు కాపాడే వారు. అయినా కూడ వారు ఆ సంపదపై ఎలాంటి అధికారాన్ని కల్గియుండేవారు కాదు. నిశ్చయముగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఒక గొప్ప వ్యాపారి. కాని వారికి ఉన్నటు వంటి అలవాటు ఏమిటనగా రాబడి రావడంతోనే ఆ ధనమును దైవమార్గంలో ఖర్చు చేసేవారు. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన మరియు వారు రజి ఖలీఫాగా ఎన్నుకునే సమయానికి వారి వద్ద ఏ మాత్రం నగదు లేకుండెను. ఖలీఫాగా ఎన్నుకోబడిన రెండవ రోజే వారు రజి బట్టల మూటను ఎత్తుకొని వాటిని అమ్మడానికి బయలుదేరినారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు దారిలోకలిసారు. మీరు ఏమి చేయబోతున్నారు? అని అడిగారు. అందుకు వారు రజి నేను కూడ ఏమైన తినాలి కదా!, ఒకవేళ నేను బట్టలను అమ్మకపోయినచో నేను ఎక్కడి నుండి తినాలి? అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా జరుగకూడదు. ఒకవేళ మీరు బట్టలను అమ్మడానికి వెళ్ళినచో ఖిలాఫత్ బాధ్యతలు ఎవరు నిర్వహిస్తారు? అని అడిగారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఒకవేళ నేను ఈ పని చేయనిచో నా ఖర్చులు ఎలా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు మీరు బైతుల్ మాల్ నుండి భృతి తీసుకోండి అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నేను అలా చేయలేను. బైతుల్ మాల్‌పై నాకు ఎలాంటి హక్కు లేదు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ధార్మిక కార్యక్రమాలు చేయువారి కోసం బైతుల్ మాల్ నుండి ధనమును ఖర్చు చేయవచ్చును అని ఖుర్ఆన్ కరీం అనుమతించిన తరువాత మీరు ఎందుకు తీసుకోకూడదు? అని నచ్చజెప్పారు.

ఆ తరువాత బైతుల్ మాల్ నుండి వారి రజి కొరకు భృతిని నిర్ణయించారు. కాని ఆ కాలానికి అనుగుణముగా చూసిన కూడ ఆ భృతితో కేవలం రొట్టెలు మరియు దుస్తువులు మాత్రమే కోనుగోలు చేయగలిగేవారు. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 468)

ఇబ్నే అబూ ములైక ఇలా తెల్పినారు: హజ్రత్ అబూబకర్ రజి చేతి నుండి ఒకవేళ ఒంటె ముక్కుత్రాడు జారిపోయినా కూడ వారు రజి స్వయముగా ఒంటె నుండి క్రిందికి దిగి ఆ త్రాడును తీసుకునేవారు. అందుకు ప్రజలు మీరు మమ్ములను ఆ త్రాడు ఇవ్వమని ఎందుకు అడుగడం లేదు? మేము మీకు అందిస్తాము కదా! అని అడుగగా, అందుకు హజ్రత్ అబూబకర్ రజి " నా ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నేను ప్రజల నుండి ఏ వస్తువును అడుగకూడదని నాకు ఆదేశించారు." అని సమాధానం ఇచ్చారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1 పుట 92, ముసన్నిద్ అబూబకర్ సిద్దీఖ్, హదీస్ 65, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998).

ఈ స్థాయి మేరకు వారు జాగ్రత పాటించేవారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " ఒక రోజు కొంత మంది మస్జిద్‌లో కూర్చొని అబూబకర్ రజికు మనపై ఎందుకు ప్రాధాన్యత నిస్తున్నారు?. వారు చేస్తున్నటు వంటి సత్కార్యములను మనము కూడ చేస్తున్నాముకదా! అని మాట్లాడుకొనుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మాటలను వినగానే " ఓ ప్రజలారా! నమాజ్‌లు, ఉపవాసాల వలన అబూబకర్ రజికు ప్రాధాన్యత లభించడం లేదు, అతని మనస్సులో ఉన్నటువంటి సత్కార్యపు సంకల్పం వలన ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది." అని అన్నారు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 19, పుట 765)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక ఖుర్ఆన్ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ అబూబకర్ రజి స్థాయిని గౌరవాన్ని గూర్చి ఇలా తెలిపారు: " అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. నీవు సంపూర్ణమైన నమ్మక స్థాయికి చేరువరకు, అన్ని ఆంటకాలు, అంధాకారపు పరదాలు తొలిగిపోయి నేను పాతవ్యక్తిని కానని, ఇప్పుడు ఒక నూతన ప్రపంచం, నూతన భూతలం, నూతన ఆకాశంలతో పాటు నేను కూడ ఒక క్రొత్త ప్రాణిగా మారాను అనే భావన కలిగేంత వరకు నీవు ప్రార్థనలను చేస్తూనే ఉండుము. ఈ పునర్జీవితాన్నే సూఫీలు బఖా (నిజమైన జీవితం) అని నామకరణం చేశారు. మానవుడు ఈ స్థాయికి చేరుకున్నప్పుడు అల్లాహ్ తాలా అతనిలో ఒక ఆత్మను ఊదుతాడు. దేవదూతలు అతని వద్దకు వస్తూపోతుంటారు. ఈ ఆంతర్యాన్నే దృష్టి యందుంచుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా అన్హును ఉద్దేశించి ఇలా అన్నారు. ఒకవేళ మీలో ఎవరైనా ఈ భూతలం మీద నడిచే మృత శరీరాన్ని చూడాలనుకున్నచో వారు అబూబకర్ రజిను చూడవచ్చును. అబూబకర్ రజికు ఈ స్థానం వారి బాహ్య సత్కార్యముల వలన గాకుండా వారి అంతరాత్మలో ఉన్నటువంటి సత్కార్యపు సంకల్పం వలన లభించింది. " (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 98)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా తెలిపారు: ఒకసారి కొంత మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఏదో ప్రయాణంపై బయలు దేరినారు. ఆ క్రమంలో బస చేసినప్పుడు అనేక గుంపులుగా వేరు వేరుగా కూర్చున్నారు. ఒకరు మరొకరితో మరొకరు ఇంకొకరితో కూర్చున్నారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా తెలిపారు. నేను హజ్రత్ అబూబకర్ రజి ప్రక్కనే గుడారం వేసుకున్నాను. కొంత మంది పల్లెటూరి వ్యక్తులలో ఒక వ్యక్తి కూడ మాతో ఉన్నాడు. మేము ఏ పల్లెటూరి వ్యక్తి ఇంట్లో ఉన్నామో ఆ వ్యక్తి భార్య గర్భవతిగా ఉన్నది. ఈ వ్యక్తి అతని భార్యతో " నీకు కొడుకు పుట్టాలని నీవు కోరుకుంటున్నావవా?." అలా అయితే నీవు నాకు ఒక మేకను ఇవ్వుము, నీకు కొడుకు పుడుతాడు" అని అన్నాడు. అందుకు ఆ మహిళ అతనికి ఒక మేకను ఇచ్చింది. ఆ పల్లెటూరి వ్యక్తి ఏవో కొన్ని పదాలను ఆ మేక ముందు చదివాడు. ఏవో జంతర్ మంతర్ పదాలను చదివాడు. ఆ తరువాత ఆ మేకను కోసాడు. ఆ తరువాత ప్రజలు దాని మాంసాన్ని తినడానికి కూర్చొగా వారిలో ఒకరు ఈ మేక ఎలాంటిదో మీకు తెలుసా? అని అడిగాడు. ఆ తరువాత అతడు జరిగినదంతయు చెప్పాడు. ఆ వ్యక్తి ఏ విధముగా ఆ మహిళకు చెప్పి ఈ మేకను తీసుకున్నాడో, ఆ మేకపై దుఆలు చేస్తే నీకు కొడుకు పుడతాడు అని చేప్పాడో అన్ని వివరంగా చెప్పాడు.

కథకుడు మరల ఇలా తెలిపాడు. హజ్రత్ అబూబకర్ రజి కూడ అక్కడే ఉండడాన్ని నేను చూశాను. వారు కూడ భోజనం చేసేవారిలో కూర్చున్నారు. ఈ

విషయం వారికి తెలియగానే వారు రజి తమ వ్రేలును గొంతులో వేసి ఆ భోజనాన్ని బయటికి కక్కినారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 19-20, ముసన్నిద్ అబూ సయీద్ ఖుద్రి రజి, హదీస్ సంఖ్య 11420, దారుల్ హదీస్ అల్ ఖాహిరహ్ 2012)

అనగా వారు తిన్న భోజనాన్ని బయటికి కక్కినారు. అన్యారాధనకు కారణమైనా భోజనాన్ని నేను తినను అని అలా తెలిపారు.

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హా ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజి గారికి ఒక సేవకుడు ఉండేవాడు. అతడు వారికి తన సంపాదనను తీసుకవచ్చి ఇచ్చేవాడు. హజ్రత్ అబూబకర్ రజి అతడు తీసుకవచ్చి ఇచ్చిన వాటిని కూడ తినేవారు. ఒకరోజు అతడు ఏదో తీసుకరాగా హజ్రత్ అబూబకర్ రజి దానిని తిన్నారు. ఆ తరువాత ఆ సేవకుడు దీనిని నేను ఏ విధముగా తీసుకవచ్చానో తెలుసా? అని అడిగాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఎలా తీసుకవస్తున్నావు? అని అడిగారు. అప్పుడు అతడు నేను మూర్ఖత్వ కాలంలో జోతిష్యం చేప్పేవాడిని, నాకు జోతిష్యంను గూర్చి పూర్తి పరిజ్ఞానం లేదు. అందుకే కల్పించి చేప్పేవాడిని. కాని నేను ఒక వ్యక్తికి జోతిష్యం చెప్పాను. అతడు నాకు బదులుగా ఈ తినుబంధారంను ఇచ్చాడు. ఆ తినుబంధారమునే ఇప్పుడు మీరు తిన్నారు అని చేప్పాడు. అప్పుడప్పుడు బహుమానం తీసుకవచ్చేవాడు, కొన్ని సార్లు వండి తీసుకవచ్చే వాడు. మొత్తానికి హజ్రత్ అబుబకర్ రజి ఆ విషయం తెలుసుకోగానే తమ వ్రేళ్ళను నోటిలో వేసుకొని తిన్నదానిని బయటికి కక్కినారు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, అన్సార్, బాబ్ అయ్యాముల్ జాహిలియ్యతు, హదీస్ 3842) ఇలాంటి ధర్మబద్ధం కాని భోజనాన్ని నేను భుజించను అని తెలిపారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే గర్వంతో తన దుస్తువులను నేలపై రాక్కుంటూ నడుస్తాడో ప్రళయదినమున అట్టి వారివైపు అల్లాహ్ తాలా చూడదు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నా లుంగి ఒకవైపు నుండి జారుతూ ఉంటుంది కాని నేను ప్రత్యేక శ్రద్ధను తీసుకున్నచో జారదు అని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు గర్వంతో నడువవు అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్హాబన్నబి (స), బాబ్ ఖౌలన్నబి (స) లౌ కుంత ముత్తఖజన్ ఖలీలన్, హదీస్ 3665)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

"ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎవరి దుస్తువులైతే క్రిందికి వ్రేలాడుతాయో వారు నరకానికి వెళ్ళుతారు అని అన్నారు. ఈ మాట విని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా ఏడ్వసాగారు. ఎందుకనగా వారి లుంగికి క్రిందికి జారిపోతూ ఉంటుంది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నీవు నరకవాసుడవు కావు అని వారితో అన్నారు. మొత్తానికి సంకల్పానికి చాలా ప్రాధాన్యత ఉన్నది. అందుకే ముందు జాగ్రతలు పాటించడం చాలా అవసరం. " (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 25)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల సంపూర్ణ వినయ, విధేయతలు మరియు రసూలుల్లాహ్ (స) పట్ల అభిమానం, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు పౌరుషాన్ని కల్గియుండే అంశాల ప్రస్తావన ఇలా గలదు. ఒక రోజు హజ్రత్ ఆయిషా రజి ఇంట్లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద పెద్దగా మాట్లాడుతున్నారు. అంతలోనే వారి తండ్రి గారు అనగా హజ్రత్ అబూబకర్ రజి అక్కడికి వచ్చారు. ఈ పరిస్థితిని చూసి వారు భరించలేక పోయారు. దైవ ప్రవక్త (స)తో ఇలా మాట్లాడుతారా? అని తమ కుమార్తెను కొట్టడానికి ముందుకు వచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే తండ్రి కూతురి మధ్యకు వచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి ఇచ్చే శిక్ష నుండి హజ్రత్ ఆయిషా రజిను కాపాడినారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి తిరిగి వెళ్ళిపోయినా తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజితో ఈ రోజు నేను నిన్ను మీ తండ్రి నుండి ఎలా కాపాడానో చూశావా? అని హాస్యస్పదముగా అన్నారు. కొన్ని రోజుల తరువాత హజ్రత్ అబూబకర్ రజి మరల వచ్చారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఆయిషా రజి నవ్వుతూ సంతోషంగా మాట్లాడుతున్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారితో మీరు మీ తగాదలో నన్ను కలిపారు. ఇప్పుడు మీ సంతోషంలో కూడ నన్ను కలుపుకోండి అన్ని వేడుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి రజిని కలుపుకున్నారు (సునన్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ మా జాఅ ఫిల్ మజాహ్, హదీస్ 4999)

హజ్రత్ ఉఖ్బా బిన్ హారిస్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ హసన్ రజిను ఎత్తుకొని, వారితో నా తల్లిదండ్రులు నీ కోసం అర్పితం కాను. నీవు ప్రవక్త రూపురేఖలతో, ఆకారంతో జన్మించావు. నీలో అలీ రజి రూపు రేఖలు, ఆకృతి కనిపించడం లేదు అని అంటూ ఉండగా, ఆ మాట విని హజ్రత్ అలీ రజి నవ్వుచుండగా నేను చూశాను. (బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ మనాకిబుల్ హసన్ వల్ హుస్సైన్ రజియల్లాహ్ అన్హుమా హదీస్ 3750)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజయల్లాహ్ తాలా అన్హుమా ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కుమార్తె అయినా హజ్రత్ హఫ్సా రజి గారి భర్త మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులైన హజ్రత్ హునైస్ బిన్ హుజాఫా సహ్మి రజి గారు బదర్ యుద్ధంలో పాల్గొని గాయపడి మదీనాలో మృతి చెందడం వలన వితంతువుగా మారిపోయారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇలా తెలిపారు. నేను ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను కలిసి వారితో హఫ్సాను గూర్చి ప్రస్తావించాను. ఆపై ఒకవేళ మీరు కోరినచో హఫ్సా రజి వివాహం మీతో జరిపిస్తాను అని అన్నాను. అందుకు వారు నేను ఈ విషయంను గూర్చి ఆలోచించి సమాధానం ఇస్తాను అని అన్నారు. అలా నేను కొన్ని రోజులు వేచి యున్నాను. ఆ తరువాత ఒకరోజు హజ్రత్ ఉస్మాన్ రజి నన్నుకలిసి ప్రస్తుత పరిస్థితుల వలన ఇప్పుడే వివాహం చేసుకోవడం మంచిది కాదని భావిస్తున్నట్లుగా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేను హజ్రత్ అబూబకర్ రజిను కలిసాను. వారికి కూడ ఆ విషయాన్ని తెల్పి ఒకవేళ మీరు ఇష్టపడినచో నేను హఫ్సా రజి వివాహం మీతో జరిపిస్తాను అని అన్నాను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి మౌనంగా ఉండిపోయారు. నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఉస్మాన్ రజి కంటే వారి మౌనమే నన్ను చాలా బాధించింది. ఆ తరువాత నేను కొన్ని రోజుల వరకు వేచి యుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హఫ్సా కొరకు వివాహ సందేశాన్ని పంపారు. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హఫ్సా వివాహం జరిపించాను. ఆ తరువాత ఒకరోజు హజ్రత్ అబూబకర్ రజి నన్ను కలిసి ఇలా అన్నారు: మీరు హఫ్సా రజిను గూర్చి ప్రస్తావించారు. నేను మౌనంగా ఉన్నాను అందుకు బహుశా మీరు నా పట్ల కోపంగా ఉన్నారని అనుకుంటున్నాను. అప్పుడు నేను అవును కోపంగానే ఉన్నాను అని అన్నాను. అందుకు వారు రజి ఇలా అన్నారు. వాస్తవమేమనగా, మీరు ప్రస్తావించారు. కాని నేను మీకు సమాధానం ఇవ్వక పోవడానికి గల కారణమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హఫ్సాను వివాహం చేసుకోవాలనుకుంటున్న విషయం నాకు తెలిసింది. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిష్టాన్ని నేను వ్యక్తపర్చడం సమంజసం కాదు కదా!. అందుకే నేను మౌనంగా ఉండిపోయాను. కాదనట్లుగా వ్యవహరించాను. మరల వారు ఇలా తెలిపారు. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సంబంధాన్ని కాదనుకున్నచో నేను తప్పకుండా మీ కూతురిని వివాహం చేసుకునే వాడిని. (సహి బుఖారి,కితాబుల్ మఘాజి, హదీస్ 4005)

హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూబకర్ రజిను అభినందించు అంశంను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మృతి చెందిన తరువాత వారిని ఒక బల్లపీటపై పడుకొబెట్టిన సమయంలో వారి కోసం దుఆ చేస్తున్న వారిలో నేను కూడ ఒకడిని దుఆ చేస్తూ అక్కడే నిలబడి ఉన్నాను. అంతలోనే ఒక వ్యక్తి నా వెనుక నుండి వచ్చి నా భుజంపై తన మోచేతిని పెట్టి ఇలా అన్నాడు. అల్లాహ్ నిన్ను కరుణించుగాకా!. అల్లాహ్ నిన్ను కూడ మా ఇరువురు మిత్రులతో కలిపి సమాధి చేయును అని నేను నమ్ముతున్నాను. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను చాలా సార్లు విన్నాను. అనగా నేను , అబూబకర్ మరియు ఉమర్ కలిసి ఫలాన చోట ఉన్నాము. నేను, అబూబకర్ మరియు ఉమర్లం కలిసి ఈ పని చేశాము. నేను అబూబకర్ మరియు ఉమర్లం కలిసి వెళ్ళిపోయాము. కావున అల్లాహ్ తాలా మిమ్ములను కూడ ఆ ఇరువురి ప్రక్కనే సమాధి చేయిస్తాడు అని నమ్ముతున్నాను అని అన్నారు. నేను వెనుకకు తిరిగి చూడగా వారు హజ్రత్ అలీ బిన్ అబూబ తాలిబ్ గారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్హాబున్నబి (స) , బాబ్ ఖౌలన్నబి (స) లౌ కుంత ముత్తఖిజా ఖలీలన్ , హదీస్ సంఖ్య 3677)

ఇన్షా అల్లాహ్ రాబోవు జుమాలో మిగితా అంశాలను ప్రస్తావించెదను.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహ్ అన్హా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చచ్చిపోయిన మేక వద్ద నుండి వెళ్ళుచూ " మీరు దాని తోలు నుండి ఎందుకు ప్రయోజనం పొందడం లేదు? " అని హుజూర్ (స) అడిగారు. అందుకు అనుచరులు అది చచ్చిన మేక కదా! అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) " దాని మాంసం మాత్రమే నిషేదించబడింది" అని తెలిపారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 27 OCT- 03 NOV 2022 Issue No. 43 - 44.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సెప్టెంబర్ 26, 2022 (సోమవారం)

ఈ రోజు జమాఅత్ అహ్మదియ్య అమెరికా చరిత్రలో అత్యంత చారిత్రాత్మకమైన, ఎంతో ప్రతీష్టాత్మకమైన శుభదినం. హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అమెరికా కొరకు 5వసారి తమ పర్యటనను ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 16 జూన్ నుండి 24 జూన్ 2008లో మొదటి సారి అమెరికాను పర్యటించారు. ఆ తరువాత నాలుగు సంవత్సరాలకు అనగా 2012లో అమెరికాను పర్యటించారు. ఈ సారి హుజూర్ అన్వర్ అమెరికాలో జూన్ 16 నుండి జులై 3వ తేది వరకు ఉన్నారు. ఈ పర్యటన మధ్యలోనే హుజూర్ అన్వర్ గారు 27 జూన్ 2012న కెపిటల్ హిల్‌లో ఒక చారిత్రాత్మక ప్రసంగం చేశారు.

ఆ తరువాత తదుపరి సంవత్సరమే అనగా 2013లో హుజూర్ అన్వర్ మూడవ సారి అమెరికాకు చెందిన పశ్చిమ ప్రాంతాలను లాస్ ఏంజీల్ ను పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హుజూర్ అన్వర్ గారు మే 4 నుండి మే 15 వరకు బస చేశారు. ఈ మధ్య కాలంలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. మరల 2018లో హుజూర్ అన్వర్ నాలుగవ సారి అమెరికాను పర్యటించారు. ఈ పర్యటనలో హుజూర్ అన్వర్ అక్టోబర్ 15 నుండి నవంబర్ 5వ తేది వరకు అక్కడే బస చేశారు. ఈ పర్యటణలో భాగంగానే హుజూర్ అన్వర్ గారు 2 నుండి 3 రోజుల కొరకు గోయిటేమాలాను కూడ పర్యటించారు.

నేడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 5వ సారి తమ అమెరికా పర్యటనను జియాన్ నగరం నుండి ఎంతో శుభప్రదముగా ప్రారంభించారు.

## లండన్ నుండి అమెరికా కొరకు ప్రయాణం:-

సెప్టెంబర్ 26వ తేది సోమవారం రోజున ఒంటిగంటకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ గృహము నుండి బయటికి వచ్చారు. హుజూర్ అన్వర్‌కు వీడ్కోలు పలకడానికి జమాఅత్ సభ్యులైన పురుషులు, మహిళలు ఏకమైయ్యారు. హుజూర్ అన్వర్ దుఆ చేయించారు, ఆ తరువాత తమ చేతిని పైకి ఎత్తి అందరికి అస్సలాము అలైకుం తెలిపారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ విమానాశ్రయానికి బయలుదేరినారు. సుమారు 1:45 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు హెథ్రో విమానాశ్రయానికి చేరుకోని, ప్రత్యేకలాంజ్‌లో కూర్చున్నారు.

హుజూర్ అన్వర్ గారు రావడానికి ముందే ఒక ప్రత్యేక ఏర్పాటు ద్వారా సమాగ్రిని బుక్ చేయడం మరియు బోర్డింగ్ కార్డులను తీసుకొను కార్యక్రమమును పూర్తి చేశారు. విమానాశ్రయంలో హుజూర్ అన్వర్‌కు వీడ్కొలు పలకడానికి గౌ॥ రఫీఖ్ అహ్మద్ హయాత్ అమెరికా జమాఅత్ అమీర్ గారు, గౌ॥ సాహెబ్జాదాహ్ మిర్జా వఖాస్ అహ్మద్ నాయిబ్ సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ యు.కే గారు, గౌ॥ మేజర్ మహ్‌మూద్ అహ్మద్ ప్రత్యేక భద్రత ఉన్నతాధికారి గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాతో పాటు వచ్చారు.

జమాఅత్ అహ్మదియ్య అమెరికా వారు ఈ పర్యటనకు చెందిన కొన్ని వ్యవహారాలను చక్కబెట్టడం కోసం ఇద్దరు సభ్యులతో కూడిన ఒక బృందాన్ని లండన్‌కు పంపించారు. ఆ బృందంలో గౌ॥ మున్ఇం నయీం చేర్మెన్ హ్యూమానిటి ఫస్ట్ అమెరికా గారు, గౌ॥ డాక్టర్ తన్వీర్ అహ్మద్ గారు ఉన్నారు. అమెరికా నుండి వచ్చిన ఆ ఇద్దరు సభ్యులు కూడ ఈ ప్రయాణంలో హుజూర్ బృందంలో పాల్గొన్నారు.

2 :45 నిమిషాలకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాట్లను అనుసరించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విమానంలోకి ప్రవేశించారు. యునటైడ్ ఏయిర్‌లైన్‌కు చెందిన విమానం (యుఏ959) 3:20 నిమిషాలకు హెథ్రో లండన్ విమానాశ్రయం నుండి షికాగో(అమెరికా) కు బయలుదేరింది. సుమారు 8 గంటల 30 నిమిషాల ప్రయాణం తరువాత షికాగోకు చెందిన కాలమాణం ప్రకారం 5 గంటల 53 నిమిషాలకు విమానం షికాగోకు చెందిన ఓహరే అంతర్జాతీయ్య విమానాశ్రయానికి చేరుకున్నది.

(షికాగో (అమెరికా) కాలమాణం ఇంగ్లాండ్ కాలమాణం కంటే 6 గంటలు వెనకకు ఉంటుంది.)

## అమెరికాలో హుజూర్ అన్వర్ గారికి ఆధారభిమానాలతో కూడిన ఘనస్వాగతం:-

యు.ఎస్.ఏ అమీర్ సాహెబ్ గౌ॥ సాహెబ్జాదహ్ మిర్జా మఘ్ఫూర్ అహ్మద్ గారు మరియు యు.ఎస్.ఏ నాయిబ్ అమీర్ సాహెబ్ గౌ॥ డాక్టర్ నసీం రహ్మతుల్లాహ్ గారు విమానపు ద్వారం వద్ద హుజూర్ అన్వర్ గారికి స్వాగతం పలికారు.

అదే విధముగా యునటైడ్ ఏయిర్ లైన్ 5వ టెర్మినల్ యొక్క అసిస్టెంట్ మేనేజర్ మిష్టర్ ........ గారు, షికాగోకు చెందిన ఏయిర్ పోర్ట్ అథారిటికి చెందిన మేనేజర్ మిష్టర్.........గారు, ప్రాంతీయ పోలీస్ చీఫ్ మరియు కస్టమ్‌బార్డర్ పెట్రోల్ వి.ఐ.పి రిసీపిష్చన్ ఇంచార్జ్ మిష్టర్ ఫారిసి గార్లు కూడ విమానపు ద్వారం వద్ద హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారికి స్వాగతం పలికారు. ఆ తరువాత ఒక ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాటు ప్రకారం హుజూర్ అన్వర్‌ను ఒక ప్రత్యేకమైన లాంజ్‌లోకి తమతో పాటు తీసుకవెళ్ళారు.

లాంజ్‌లో వసీం మలిక్ గారు నాయిబ్ అమీర్ అమెరికా, అమ్జద్ మహ్‌మూద్ ఖాన్ గారు నేష్నల్ సెక్రటరి అమూరే ఖారిజా గార్లు కూడ హుజూర్ అన్వర్‌ను స్వాగతించారు. లాంజ్‌లో గౌ॥సాహెబ్జాది అమతుల్ ముసవ్విర్ సాహెబా శ్రీమతి గౌ॥ అమీర్ సాహెబ్ ము.ఎస్.ఏ గారు హజ్రత్ భేగం సాహిబా మద్దెజిల్లాహో తాలాను స్వాగతించారు. ఆ లాంజ్‌లోకే ఇమిగ్రేషన్ అధికారి వచ్చి పాస్‌పోర్ట్‌ను పరిశీలించారు.

6:20 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విమానాశ్రయం నుండి బయటికి వచ్చారు. గౌ॥ డాక్టర్ హమీదుర్రహ్మాన్ నాయిబ్ అమీర్ యు.ఎస్.ఏ గారు, గౌ॥ అజ్‌హర్ హనీఫ్ గారు నాయిబ్ అమీర్ మరియు ముబల్లిఘ్ ఇంచార్జ్ యు.ఎస్.ఏ, గౌ॥ ముఖ్తార్ అహ్మద్ ముల్‌హి గారు నేష్నల్ జనరల్ సెక్రటరి, గౌ॥ డాక్టర్ బిలాల్ రానా గారు నేషనల్ సెక్రటరి అమూరే ఆమా, మలిక్ బషీర్ అహ్మద్ గారు నేష్నల్ అమీన్, గౌ॥ శంషాద్ అహ్మద్ నాసిర్ గారు ముబల్లిఘ్ సౌత్ వర్జానీయ, గౌ॥ అర్షద్ అహ్మద్ మాహి గారు ముబల్లిఘ్ షికాగో గారు అందరు కలిసి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.

ఇప్పుడు విమానాశ్రయం నుండి జాయిన్ జమాఅత్ కేంద్రమైన " మస్జిద్ ఫతహ్ అజీం" కు బయలుదేరినారు. షికాగోకు చెందిన విమానాశ్రయపు 5వ టెర్మినల్ యొక్క అసిస్టెంట్ మేనేజర్ కూడ హుజూర్ అన్వర్ గారితోనే ఉన్నారు. వీరు లాంజ్‌లో తమ అకాంక్షను వ్యక్తపరిచి హుజూర్ అన్వర్ తో కలిసి ఒక ఫోటో దిగారు. హుజూర్ అన్వర్ గారు విమానాశ్రయం బయట ఉన్న వాహనంలో కూర్చుంటున్న సమయంలో కూడ ఆ మేనేజర్ హుజూర్ అన్వర్ గారి వాహనం వద్ద నిలబడ్డారు. వారి కన్నుల నుండి కన్నీరు కారుతుంది. వారు ఇలా అన్నారు. నా జీవితం మొత్తానికి ఈ రోజు ఒక ఆధ్యాత్మికత సంతరించుకున్నది. నా ఏ పుణ్యకార్యం పనికి వచ్చిందో తెలియదు కాని, ఈ రోజు నేను ఇంత గొప్ప ఆధ్యాత్మిక మహా పురుషుడిని కలిసే భాగ్యమును పొందాను. నాకు ఆ మహా పురుషుని సాన్నిహిత్యపు భాగ్యం లభించింది. నాకు చాలా గొప్ప ప్రతిఫలం లభించింది. నేటి ఈ ఘటన జీవితమంతయు గుర్తుంచుకొనునట్టి సంఘటన.

షికాగో ఏయిర్‌పోర్ట్ ఆథారిటి 5వ టెర్మినల్ మేనేజర్ మిష్టర్ బెన్ సిపియోరా గారు కూడ తమ ఆకాంక్షను వ్యక్తపర్చి హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగారు. వీరు ఆ రోజు సెలువుపై ఉన్నారు. కాని వారికి ఖలీఫతుల్ మసీహ్ వస్తున్నారనే విషయం తెలియగానే వారు తమ సెలువును రద్దు చేసుకొని హుజూర్‌అన్వర్ గారిని స్వాగతించుటకు, హుజూర్ అన్వర్ ను కలుసుకొనుటకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. హుజూర్ 2012లో షికాగోకు వచ్చినప్పుడు నేను కలువలేక పోయాను. ఈ రోజు నాకు వస్తున్నారనే విషయం తెలియగానే నా సెలువును రద్దు చేసుకొని హుజూర్ ను చూడడానికి, కలవడానికి వచ్చాను అని అన్నారు.

6గంటల45 నిమిషాలకు హుజూర్ అన్వర్ విమానాశ్రయం నుండి బయలుదేరి సుమారు ఒక గంట ప్రయాణం చేసిన తరువాత 7 గంటల 40 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు జాయిన్ జమాఅత్‌కు చేరుకున్నారు. (తదుపరి సంచికలో చదువుము).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz